సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
Telangana
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం 09 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 222
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

చమురు కంపనీలకుకు 30వేల కోట్ల సబ్సిడీ చెల్లింపు
కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్8(సాక్ష్యం): ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకుకు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీయ ఎల్ పీజీ అమ్మకాలపై కంపెనీలకు కలిగే నష్టాలను భర్తీ చేయడానికి ఈ సబ్సిడీని ఉద్దేశించారు.

మిగతా 2 లో..



## మెదక్ ఎంపీ రఘునందన్‌కు బెదిరింపులు

సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్

హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా

మిగతా 2 లో..

# విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్
# విచారణను సీబీఐకి అప్పగించండి

- ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల
- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కేసీఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్, రాధా కిషన్‌లకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు
- సీబీఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉ ందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని

మిగతా 2 లో..

# పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

## ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించినట్లు ప్రకటన



న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(సాక్ష్యం): ట్రంప్ సుంకాల బెదిరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉ క్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు– తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు– ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్–రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను

మిగతా 2 లో..

### షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి

న్యూఢిల్లీ, ఆగస్ట్ 8(సాక్ష్యం): ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి

మిగతా 2 లో..



# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఈసీ ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

బెంగళూరు,ఆగస్ట్ 8(సాక్ష్యం): ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాని ్న రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు– ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు

మిగతా 3 లో..

# చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

- బండి సంజయ్‌కు కేటీఆర్ హెచ్చరిక
- కేటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు



హైదరాబాద్,ఆగస్ట్8(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోప ణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉ పసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ–సులు పంపుతానని హెచ్చరించారు.ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ..

మిగతా 2 లో..

## 10న బీజేపీలోకి గువ్వల



హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు

మిగతా 2 లో..

# కమీషన్ల కోసమే కాళేశ్వరం

ప్రతి పథకం వెనకా కమిషన్ల బాగోతం

- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బీఆర్‌ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి



హనుమకొండ,ఆగస్ట్ 8(సాక్ష్యం): గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్‌ఎస్

మిగతా 3 లో..

### ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను
## తిరిగి ప్రారంభించాలి

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు,

మిగతా 2 లో..



## ఆదాయపు పన్ను చట్టంపై పునరాలోచన

పూర్తి అధ్యయనం తరువాత ప్రవేశపెట్టే యోచన

న్యూఢిల్లీ,ఆగస్ట్8(సాక్ష్యం): ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం–1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సిద్ధమైన కేంద్రం ఆదాయపు పన్ను నూతన బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే, ఈ బిల్లును తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉ పసంహరించుకున్నట్లు తెలుస్తోంది. దీన్ని అప్‌డేట్ చేసి మళ్లీ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు– సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ

మిగతా 2 లో..

# భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు



- అప్రమత్తంగా ఉండాలి సీఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- ఆవరిస్తున్న క్యుములో నింబస్
- భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్8(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉ న్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉ న్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో

మిగతా 3 లో..

## సృష్టి కేసులో ఇద్దరు కేజీహెచ్ డాక్టర్లు

తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): 'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉ న్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్–అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు. ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

## 10న బీజేపీలోకి గువ్వల

మొదటిపేజీ తరువాయి..

రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. ఈ నెల 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## సృష్టి కేసులో ఇద్దరు కేజీహెచ్ డాక్టర్లు

మొదటిపేజీ తరువాయి..

విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ– ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు– సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు.

# విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని



మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్‌ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ–ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు– పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు– సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు– దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు– అవుతాయి. రూ. వేల కోట్లు– అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు– ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు– మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు– తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు– చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు– తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ–బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు– బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు– బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర



ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ–ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు– లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

## ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

మొదటిపేజీ తరువాయి..

బదిలీలు జరుగుతున్నట్లు– చెప్పారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు



మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు– ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్‌ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్‌ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ–సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్‌ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు– ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

మొదటిపేజీ తరువాయి..

చాటుకున్నట్లు– తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్–రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు– పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

## షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

మొదటిపేజీ తరువాయి..

షెడ్యూల్ ఖరారైనట్లు– తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు.

## ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

మొదటిపేజీ తరువాయి..

దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు రూ. 12 వేల సబ్సిడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్ధిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం.మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు- పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు-తెలిపారు.మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ.30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు- తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటు-వంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు.అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హోస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు- ఇన్‌స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ-డిపాజిట్ ను కవర్ చేస్తుంది. ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండర్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ.300 కు పెంచారు.ఉజ్వల యోజన లబ్ధిదారులలో ఎల్ పిజి సగటు- తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019-20లో మూడు రీఫిళ్లనుంచి 2022.23లో సగటు- వినియోగం 3.68 కి పెరిగింది. 2024-25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

## మెదక్ ఎంపీ రఘునందన్‌కు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి..

9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు- పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్మంటే కాపాడు కోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

## ఆదాయపు పన్ను చట్టంపై పునరాలోచన

మొదటిపేజీ తరువాయి..

వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్రం లోక్‌సభ లో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లును సెలెక్ట్ కమిటీ–కి పంపించారు. ఈ కమిటీ– దీన్ని అధ్యయనం చేసి జులై 21న తమ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది. మొత్తం 4500 పేజీలతో కూడిన ఈ నివేదికలో ముసాయిదా బిల్లుకు 285 ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం.. దానికి అనుగుణంగా కొత్త బిల్లును రూపొందించేందుకు సిద్ధమైంది. ఈ అప్‌డేటెడ్ బిల్లును ఆగస్టు 11న లోక్‌సభ ముందుకు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించినట్లు– సమాచారం. నూతన ఆదాయపు పన్ను బిల్లుకు సెలెక్ట్ కమిటీ– కొన్ని ప్రధాన సూచనలు చేసింది. ముఖ్యంగా ఇంటిపై ఆదాయం పొందుతున్న వారికి ఉపశమనం కలిగేలా కొన్ని ప్రతిపాదనలు సూచించినట్లు– తెలుస్తోంది. ప్రస్తుతం గృహ రుణ వడ్డీతో పన్ను మినహాయింపు ప్రయోజనాలు కేవలం సొంతింట్లో ఉంటున్న వారికి మాత్రమే వర్తిస్తున్నాయి. అలా కాకుండా సొంతింటిని అద్దెకు ఇచ్చిన సందర్భాల్లోనూ వడ్డీతో పన్ను మినహాయింపు కల్పించాలని కమిటీ– సూచించినట్లు– సమాచారం.

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

మొదటిపేజీ తరువాయి..

రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల



తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ ఫుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

మొదటిపేజీ తరువాయి..

మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి. మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.



# కమీషన్ల కోసమే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర




స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం.

పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

# అలీబాబా 40 దొంగలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమిషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని.. సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే -టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చకుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్ రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటు-ందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసే వాడినని తెలిపారు. పంచే గుణం మా అమ్మనాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ. వేల కోట్లు- సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు. రూ. 1000 కోట్లు- కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు.


ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

బర్కత్‌పుర బ్రాంచ్
3-4-499 & 3-4-764, బర్కత్‌పుర కమాన్ దగ్గర, బర్కత్‌పుర, హైదరాబాద్-500027.
ఫోన్: 040-27564472, 27568152

అనుబంధం- IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి)

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)/9(1)*(*ఏదయితో ఉందో దానిని నిలుపుకోవడం) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు ఇందుమూలంగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా, శ్రీ చేవలం కృష్ణ (దరఖాస్తుదారు) మరియు శ్రీమతి ఆర్ లలితా పరమేశ్వరి (సహ-దరఖాస్తుదారు) జి-1408 భవ్యాస్ తులసివనం నవోదయ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ పిన్:500072 (రుణగ్రహీత/హామీదారు పేరు మరియు చిరునామా) నుండి ఇండియన్ బ్యాంక్, బర్కత్‌పుర బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న రూ. 19,04,429.00 (రూపాయలు పంతొమ్మిది లక్షల నాలుగు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) (07/08/2025 నాటికి) రికవరీ కోసం ఇండియన్ బ్యాంక్, బర్కత్‌పుర బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ తీసుకున్న భౌతిక/నిర్మాణాత్మక (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో) స్వాధీనంలో ఉన్న క్రింద వివరించిన స్థిరాస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా', "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన 15.09.2025న విక్రయించబడుతుంది. ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకానికి తీసుకురావాలనుకుంటున్న ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ: రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, హుడా శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, మాదాపూర్ గ్రామంలోని సెక్టార్ 3 లేఅవుట్, సర్వే నం.64, ప్లాట్ నం.21, ఫ్లాట్ నం. 404, మూడవ అంతస్తు (మున్సిపల్ డోర్ నం. 1-140/3/21) 'హుడా టెక్నో ఎన్‌క్లేవ్'లోని 2025 చదరపు అడుగులు (కామన్ ఏరియా) లో 55 చదరపు గజాల విభజింపబడని వాటా (1210.35 చదరపు గజాలలోని) యావత్తు. ఫ్లాట్ యొక్క సరిహద్దులు ఉత్తరం: ఫ్లాట్ నం. 403, దక్షిణం:సైడ్ సెట్ బ్యాక్ మరియు ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు మరియు లిఫ్ట్, పడమర: ముందు సెట్ బ్యాక్ మరియు ఓపెన్ టు స్కై.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తిని M/s ఆవిర్భావ ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రై. లి. WC పరిమితులు పొందిన పరిమితులకు విస్తరించారు ఖాతా సంఖ్య : 6601786779, 07/08/2025 నాటికి బకాయి ఉన్న బ్యాలెన్స్ రూ. 1,65,02,114.00 /- (రూపాయలు ఒక కోటి అరవై ఐదు లక్షల రెండు వేల నూట పద్నాలుగు మాత్రమే) 08/08/2025 నుండి దానిపై మరిన్ని వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వ్యయాలతో

| | |
|---|---|
| ప్రాపర్టీ మీద ఎన్‌కంబ్రెన్స్, ఏవైనా | NIL |
| రిజర్వ్ ధర | రూ. 1,23,30,000.00/- (రూపాయలు ఒక కోటి ఇరవై మూడు లక్షల ముప్పై వేలు మాత్రమే) |
| ఇఎండి అమౌంట్ | రూ. 12,33,000/- (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై మూడు మాత్రమే) |
| బిడ్ ఇంక్రిమెంటల్ అమౌంట్ | రూ. 25,000/- |
| ఇ-వేలం తేదీ మరియు సమయం | 15.09.2025 సమయం: ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5.00 గం॥లు |
| ప్రాపర్టీ ఐడి నం. | IDIB6585853211 |

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.baanknet.com)ని సందర్శించాలి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.comకు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: https://www.baanknet.com మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి PSB అలయన్స్ ప్రై. లిమిటెడ్, సంప్రదింపు నంబర్ 8291220220ను సంప్రదించండి. https://baanknet.comతో వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడం జరుగుతుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08.08.2025
అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

సంప్రదించాల్సిన వ్యక్తి:
1. శ్రీ ఉమేష్ కుమార్ సింగ్ - అధీకృత అధికారి - 9948123054
2. శ్రీమతి జె. సంగీత - బ్రాంచ్ మేనేజర్/బర్కత్‌పుర - 9948123041



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఏఆర్‌బి, వర్ధమాన్ బిల్డింగ్, 2వ అంతస్తు, సెవెన్ లవ్స్ చౌక్, శంకర్‌సేత్ రోడ్, పుణే-42. ఫోన్: 020-26446043/44, ఇమెయిల్: sbi.10151@sbi.co.in.

చరాస్తి/ వోల్వో XC90 అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి తెలియజేయునది ఏమనగా M/S టాల్సన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి సంబంధించి CP(IB) నం. 199/7/HDB/2021లో IA నం.1671 ఆఫ్ 2023 విషయంలో NCLT హైదరాబాద్ బెంచ్-I నుండి 07.05.2024 నాటి ఆర్డర్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు హైపోథెకేటెడ్/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన చరాస్తులను భౌతిక స్వాధీనం చేసుకోవడం జరిగింది. M/S టాల్సన్ మోటార్స్ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన రూ. 1,06,77,848.00 (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది) 28.10.2024 నాటికి భవిష్యత్తు వడ్డీ యాదృచ్ఛిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా రాబట్టుకునేందుకు వీటిని 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' 'ఏదయితే ఉందో అది' ప్రాతిపదికన 28.08.2025న విక్రయించడం జరుగుతుంది. రిజర్వ్ ధర రూ. 33,37,000/- (రూపాయలు ముప్పై మూడు లక్షల ముప్పై ఏడు వేలు మాత్రమే మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 3,33,700/- (రూపాయలు మూడు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందలు మాత్రమే).

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ https://www.sbi.co.in/ మరియు వెబ్‌సైట్ https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

పబ్లిక్ ఇ-వేలం తేదీ & సమయం 28.08.2025 మధ్యాహ్నం 12.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు ఒక్కొక్కటి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు నిబంధనతో.

ప్రాపర్టీ ఐడి నంబర్ : SBIN10151102024002
ఆస్తి వివరాలు :
వెహికిల్ క్లాస్- మోటారు కారు, రిజిస్ట్రేషన్ నంబర్. TS09FH2250, రిజిస్ట్రేషన్ తేదీ- 20/09/2019, తయారీ/మోడల్ - VOLVO-XC-90-D5 BSIV 1969 CC, Mfg తేదీ - 03/2019, ఛాసిస్ నంబర్. YV1LF68ACK1480602, ఇంజిన్ నంబర్. 2946405, రంగు- ఒనిక్స్ బ్లాక్, Km-48367 Km
రిజర్వ్ ధర (రూ.) 33,37,000/-
ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.) 3,33,700/-
బిడ్ పెంపు మొత్తం (రూ.) 25,000/-
తనిఖీ తేదీ & సమయం :14.08.2025 మధ్యాహ్నం 12.00 గంటల నుండి 3.00 గంటల వరకు

విచారణ-అభయ్ సోమ్‌కువర్, మొబైల్ నెం. 8275130684
ప్రవీణ్ దల్వీ, CCO మొబైల్ నెం. 9881110809

ప్రదేశం: పూణే
తేది: 08.08.2025
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## పిడుగుపాటుకు ఎత్తిపోతల పైపులైన్ దిమ్మెలు నేలమట్టం

నాగర్‌కర్నూల్,ఆగస్ట్8(సాక్ష్యం): కొల్లాపూర్ నియోజకవర్గం, పెంట్లవెల్లి మండల పరిధిలోని మెరుపులు ఉరుములతో కూడిన వర్షానికి పిడుగు పడింది. పిడుగుపాటుకు ఎంగంపల్లి తండా గ్రామ సమీపంలో కృష్ణానది తీరాన నిర్మించిన ఎత్తిపోతల పథకం పైపులైన్ దిమ్మెలు నేలమట్టం అయ్యాయి. ఈ మినీ ఎత్తిపోతల పథకాన్ని 1994లో నిర్మించారు. దీని ద్వారా ఎంగంపల్లి తండా మల్లేశ్వరం మంచాలకట్ట కొన్ని గ్రామాలకు దాదాపుగా 650 ఎకరాలకు సాగునీరు సరఫరా జరిగేది. ఎత్తిపోతల పథకం నిర్మించిన మొదలు కొన్నేళ్లపాటు- ఉపయోగంలో ఉన్నా చాలాకాలం నుంచి మోటార్లు రిపేరు అయ్యాయనే నెపంతో నిరుపయోగంగా మారి శిథిలావ్యవస్థకు చేరింది. దీనిని మరమ్మతులు చేపట్టి, మళ్లీ ఉపయోగంలోకి తీసుకురావాలని రైతులు ఎంతో కాలం నుంచి కోరుతున్నారు. కృష్ణానది చెంతన ఉన్న సాగుకు నీరు అందక రైతులు మాజీ ఎంఎల్‌లకు, ప్రస్తుత మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ఎత్తిపోతలపై రైతన్నలు ఆశలు వదులుకున్నారు.

## తల్లీకూతురు దారుణహత్య

జనగామ,ఆగస్ట్8(సాక్ష్యం): జనగామ జిల్లా, జఫర్‌గడ్ మండలం, తమ్మడపల్లిలో తల్లీకూతురు గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. అందరితోను కలివిడిగా ఉండే వారు హఠాత్తుగా హత్యకు గురికావడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన గాలి రాణమ్మ (60), ఆమె తల్లి తుమ్మ అన్నమ్మ (90) ఇద్దరు గుర్తు తెలియని దుండగుల చేతిలో గురువారం రాత్రి హత్యకు గురయ్యారు. ఇంట్లో నిద్రిస్తున్న వారిద్దరిని నిద్రలేపిన దుండగులు హత్య చేసి, అక్కడి నుండి పారిపోయారు. శుక్రవారం ఉదయం ఈ హత్యోదంతం వెలుగు చూసింది. తమ్మడపల్లి (ఐ)కి చెందిన గాలి జార్జిరెడ్డి మొదటి భార్య సుందరి. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుందరి అనారోగ్యంతో మృతి చెందిన అనంతరం జార్జిరెడ్డి దేవరుప్పుల మండలం, నీర్మాలకు చెందిన తన భార్య స్వంత సోదరి రాణమ్మను రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కూతురు ఉంది. జార్జిరెడ్డి 25 సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఒంటరిగా ఉంటున్న రాణమ్మ తన తండ్రి మృతి చెందడంతో తల్లి అన్నమ్మను తమ్మడపల్లి (ఐ)కి తీసుకువచ్చి పోషించుకుంటోంది. గత ఏడేళ్లుగా ఇద్దరూ కలిసి ఉంటు-న్నారు.

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

### సీఎస్‌ను కోరిన హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్ 8(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి



నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## సేంద్రియ ఎరువులపై అనాసక్తి

వరంగల్,ఆగస్ట్8(సాక్ష్యం): సేంద్రీయ ఎరువుల వాడకం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా రైతుల్లో అవగాహన కల్పించకపోవడంతో కనీసం నిర్దేశిరచిన లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నారు. అధికారులు దృష్టి సారించకపోవడంతో కనీస లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుంతల నిర్మాణం చేపట్టుకుంటే రైతులకు వ్యయం భారం తగ్గడమే కాకుండా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చని అధికారులు అన్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడంతో పాటు రైతులకు ప్రయోజనం లేకుండా పోతుంది.పంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగ్గించాలని ప్రచారం చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉచితంగా రైతులకు ఉపాధి హామీ ద్వారా నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల పర్యవేక్షణతోపాటు నిర్లక్ష్యంలో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం రైతుల ఇళ్లలో నాడేప్ కంపోస్టు గుంతల కింద గుర్రపు నాదల గుంతల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించినా ఎక్కడా పూర్తి కాకపోవడంతో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. గుంతలను సద్వినియోగం చేసుకుంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా మారనుంది. సేంద్రీయ ఎరువు తయారీ చేయుటకు రైతుల భూమిలోని చెత్తను, ఇళ్ల పరిసరాల్లోని చెత్తను కంపోస్టు గుంతలో ఒకసారి మూడు వరసలో చెత్తను వేసి చేసుకునేలా సూచనలు చేస్తున్నారు. గుంత నింపిన తరువాత దానిపై గోనె సంచులు వేసి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీళ్లు చల్లుతూ ఉండాలి. ఇలా మూడు, నాలుగు నెలల్లో సేంద్రీయ ఎరువు తయారవుతుంది. ఇలా ఎరువు తయారీ చేసుకోవడంతో రసాయనిక ఎరువులను తగ్గించడమే కాకుండా భూసారాన్ని పెంచుకుని అధిక దిగుబడులు సాధించుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కంపోస్టు గుంతల నిర్మాణాలపై ఇప్పటికే అవగాహన కల్పించారు. అయినప్పటికీ రైతులు ముందుకు రావడంలేదు. మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.


Bandhan Bank
Regional Office: Netaji Marg, Nr. Mithakhali Six Roads, Ellisbridge, Ahmedabad-6. Phone: +91-79-26421671-75

రుణగ్రహీతలకు డిమాండ్ నోటీస్

ఈ కింద పేర్కొన్న అకౌంట్ ఎన్‌పిఎగా మారింది మరియు సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (చట్టం) అమలు, 2002 లోని సెక్షన్ 13 (2) కింద ఈ కింది రుణగ్రహీతలకు బంధన్ బ్యాంక్ లిమిటెడ్ డిమాండ్ నోటీసు జారీచేసింది. కాబట్టి, మీకు మరియు ప్రజలకు ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీచేయడమైనది.

| రుణగ్రహీతల పేరు మరియు రుణ ఖాతా నంబర్లు | తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) విశదీకరణ | డిమాండ్ నోటీసు తేదీ/ ఎన్‌పిఎ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి ఒ/ఎస్ సొమ్ము | నోటీసు అతికించిన తేదీ |
|---|---|---|---|---|
| శ్రీ మల్తుంకర్ కిషోర్ రాజ్ శ్రీమతి మల్తుంకర్ పుష్ప లత కిషోర్ రాజ్ 90000000628212, 90000000626436 | ఆ ఆస్తి అంతా – ప్లాట్ నెం.59, భాగంలో 158 చదరపు గజాలు లేదా 132.08 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న సెమీ-ఫినిష్డ్ రెసిడెన్షియల్ హౌస్, సర్వే నెం.139లో 1170 చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, గ్రామపంచాయత్ నగరం వద్ద ఉంది మరియు దీని సరిహద్దులు: ఉత్తరం బై- బై 30' వెడల్పు రోడ్డు, దక్షిణం బై- బై 30' వెడల్పు రోడ్డు, తూర్పు బై- బై ప్లాట్ నెం.60, పడమర బై- బై ప్లాట్ నెం.59 భాగం | 18.01.2025/ 03.11.2024 | లోన్ అకౌంట్ నంబర్ 90000000628212 కు రూ.26,99,689.99 మరియు లోన్ అకౌంట్ నంబర్ 90000000626436 కు రూ.39,80,848.00 మొత్తం రూ.66,80,537.99/ (నాటిని 21.12.2024) | 15.02.2025 |

బకాయిలను ముందు అయ్యే వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతోసహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు బ్యాంకుకు తిరిగిచెల్లించవలసిందిగా ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని డిమాండ్ చేయడమైనది, చెల్లించడంలో విఫలమైతే, సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13 (4) కింద బ్యాంకు తదుపరి చర్యలు తీసుకుంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టిపెట్టవలసిందిగా రుణగ్రహీతలు/తనఖాదారులను కోరడమైనది.

స్థలం: మల్కాజ్‌గిరి
తేదీ: 09/08/2025
బంధన్ బ్యాంక్ లిమిటెడ్
అధీకృత అధికారి

## వర్షపు నీటితో కోదాడ ప్రజల ఇబ్బందులు

### ఎమ్మెల్యే చొరవతో కదిలిన అధికార యంత్రాంగం

కోదాడ ఆగస్టు 8 (సాక్ష్యం)

పట్టణంలో గత రాత్రి కురిసిన వర్షానికి పలు కాలనీల్లో వరదనీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మావతి స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవి



ఆధ్వర్యంలో సిబ్బంది వరదనీరు ఆగిన ప్రదేశాల్లో నీరు నిల్చిపోవడానికి కారణాలను గుర్తించి పొక్లెయినర్ ద్వారా డ్రైనేజీలను పునరుద్ధరించారు. షిర్డీసాయి నగర్ కాలనీ వాసులు వరద నీటితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించిన మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు చొరవ చూపడంతో మున్సిపల్ అధికారులు ఖమ్మం రోడ్డులో తమ్మర వాగులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించడంతో ఇళ్లమధ్య వరదనీరు నిల్చిపోకుండా సమస్య తప్పిపోవడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్య గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే పద్మావతి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబులకు పలువురు పట్టణవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## మా కుటుంబానికి ఏమైనా జరిగితే వారిదే భాధ్యత

### కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ

కోదాడ ఆగస్టు 8 (సాక్ష్యం)

మా కుటుంబానికి ఏమైనా జరిగితే గింజల రమణారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావులదే భాధ్యత అని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల



చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో వెంకటేశ్వర రైస్ మిల్లు ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాలుగా నాపై ఆరోపణలు చేయడం ద్వారా నన్ను, నా వ్యాపారాలను ఇబ్బందిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, బహిరంగ చర్చకు రావాలని కోరినా చర్చకు రాకుండా ఉండడం ఏమిటన్నారు. చర్చించుకొని, సమస్య పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నప్పటికీ ముందుకు రాకుండా ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణలు చేయడం, ఫిర్యాదులు చేయడం వలన తన వ్యాపార, విద్యా సంస్థలపై చెడు ప్రభావం పడుతుందని, ఇది నాతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని వాపోయారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని కోరారు.

## కనకదుర్గ దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

చిట్యాల ఆగస్టు 8(సాక్ష్యం):

చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయ చైర్మన్ మారవుని ఆంజనేయులు గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం మూడవ శు



క్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతములో బాగంగా ఉదయం నుండే ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృత అభిషేకం, గణపతి పూజ స్వస్తివాచనం మంటపారాధన, మంత్రపుష్పం, మంగళహారతి లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజాల నిర్వహించారు. నార్కట్పల్లి సీఐ కైగూరి నాగరాజు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం,బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి,జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### శాంభవి దేవి దేవాలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

చిట్యాల ఆగస్టు 8(సాక్ష్యం):

చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ శ్రీ శాంభవి దేవి దేవాలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆలయ అర్చకులు శివ కిరణ్



అర్చకతత్వంలో కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వ్రతాలు ఆచరించడం జరిగింది. అనంతరం అర్చకులు మాట్లాడుతూ వరలక్ష్మి వ్రత విశేషాలను భక్తులకు వివరించడం జరిగింది ముఖ్యంగా ఈ వ్రతమాచరించడం వల్ల అష్టైశ్వర్యాలు సకల సంపదలు కలుగునుగాని అన్నారు.

# రైతుల పరిస్థితి అమ్మ బోతే అడవి కొనబోతే కొరివి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 8(సాక్ష్యం న్యూస్)

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం డి శాంత గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య వారు మాట్లాడుతూ ఆగస్టు 13 వ తేదీన నల్లగొండలో క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నిరసనలు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి వాటిని పూర్తిస్థాయిలో రద్దు చేయకుండా తాత్కాలిక ఉపసహరించుకోవటం సరికాదన్నారు. రైతులకు భవిష్యత్తులో నష్టం జరిగే పరిస్థితి ఉందని నల్ల చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని లేని పక్షంలో రైతుల్ని కలుపుకొని కేంద్ర



ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేసి స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయాలని అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఎన్ని మాయ మాటలు చెప్పినా కూడా రైతులకు ప్రయోజనం ఉండదని వారన్నారు. రైతుల పరిస్థితి కొనబోతే కొరివి అమ్మపోతే అడవి అన్న సందర్భంగా ఉన్నది తప్ప ఇవ్వాల ఎరువుల కోసం పడిగాపులు కాసి కొందామని చూసినా కూడా ఎరువులు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరమైన వారన్నారు ఈ కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలు కోరినట్లయితే ఎరువులు విత్తనాలు రైతులకు సబ్సిడీ మీద అందించాలని వారన్నారు అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది రైతుల దగ్గర ఉన్న వరి ధాన్యాన్ని 2200 2300 కు కొనుగోలు చేసి ఇవ్వాలా రైతుల దగ్గర నుండి ధాన్యం వెళ్ళిపోగానే 3000 3500 వరకు ధాన్యాన్ని అమ్ముతున్నారని వారన్నారు పత్తి మిర్చి అపరాలు మీలాంటి అన్నిటి మీద రైతులు నిలవంచుకునేందుకు ఒక మండల కేంద్రంలో గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారన్నారు ఈ సమస్యలన్నిటిమీద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల్ని కలుపుకొని భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి రైతు వ్యతిరేక మీద పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దామరచర్ల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ కుమార్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు ధానావత్ శాంత గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత లింగ నాయక్ సిపిఐ పార్టీ మండల సమితి సభ్యులు జమ్మల కోటయ్య పేరుపొంగు లక్ష్మయ్య పేరుపొంగు సైదులు పోలేపల్లి లక్ష్మయ్య పున్నయ్య ఈ ఇరిమియా దావీదు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్

చిట్యాల ఆగస్టు 08(సాక్ష్యం):

చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో, ఆక్స్ఫర్డ్,చిన్న కాపర్తి లోనీ సౌమ్య విద్యా



మందిర్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రతాలు రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు తమతోటి విద్యార్థులకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వరలక్ష్మీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో పలువురు మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగలో అన్నాచెల్లెళ్ల గొప్ప బంధాన్ని విద్యార్థులక్కు తెలియజేశారు. అనంతరం శ్రావణమాసంలో వచ్చే శుక్లపక్షం ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ద్వారా ప్రకృతి లో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకొని ఆయు ఆరోగ్యాలు తో ఉంటామని, ధన ,కనక ,వస్తు లాభం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోతున్న తరుణంలో విద్యార్థి దశలోనే మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిపే ఉద్దేశంతో వరలక్ష్మీ వ్రతాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి,పెద్ది నరేందర్,బొడిగె విజయ్, పాఠశాల ఏవో పోల గోవర్ధన్,





ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్ రెడ్డి,పెద్ది పద్మ,షేక్ షమీమున్నీసా బేగం,ఏం ధనలక్ష్మి, పి రమాదేవి,ఎన్ మాధవి,జుబేదా ఆసియా,సంపూర్ణ,డి స్వప్న లింగస్వామి,పి స్వాతి,ఎస్ కీర్తి, బొడిగ రాణి,రుద్రారపు లావణ్య, ఈరమళ్ళ లూసిక,మునుకుంట్ల వేణు,బెల్లంకొండ రాజేశ్వరి, మునుకుంట్ల స్వాతి,హర్షిని మేడిపల్లి పాల్గుణ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరద తలెత్తకుండా చర్యలు చేపట్టిన చైర్మన్ తిరుపతమ్మ సుదీర్

### ప్రజల హర్షం

కోదాడఆగస్టు 8 (సాక్ష్యం)

గత రాత్రి కురిసిన భారీ వర్షానికి నడిగూడెం బస్టాండ్ వద్ద గల చౌదరి చెరువు అలుగు పోయడంతో వరద ఉధృతి పెరగడంతో నడిగూడెం గ్రామం మీదకు వరద నీరు రాకుండా కోదాడ వ్యవసాయ మార్కెట్



కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ గురువారం రాత్రి, శుక్రవారం ముందస్తు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో అప్పటికప్పుడే జెసిబి సహాయంతో నడిగూడెం ఎస్సీ కాలనీ,బీసీ కాలనీలో రాకుండా నడిగూడెం రత్నవరం గ్రామాల ప్రధాన రహదారికి గండి పెట్టించి ఊరు మీదకు వర్షపు నీరు రాకుండా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా లోతట్టుప్రాంత ప్రజల అప్రమత్తం చేసి కిందికి వరద నీరు వెళ్లే విధంగా ముందస్తు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించారు. శుక్రవారం ఉదయం కూడ చెరువు అలుగు ద్వారా, పొలాల నుండి వరద రావడంతో వరద ఉధృతి కావడంతో కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ లోతట్టు ప్రాంతాలైన ఎస్సీ కాలనీ,బీసీ కాలనీకి నీరు ఎక్కువగా చేరుతుండడంతో అప్రమత్తమై పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చి రెండు జెసిబి లు తెప్పించి నీటి ప్రవాహాన్ని కిందికి వెళ్లే విధంగా రోడ్లకు గండి పెట్టించి నీరు ఆగే ప్రాంతాల వద్ద చెట్లను తొలగించి నీటిని దిగువ చెరువుకు మళ్ళించారు. రాత్రిపూట అప్రమత్తమైన వరద నీరు ఊరు మీదకు రాకుండా చేసి గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చేసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్ ని గ్రామస్తులు అభినందించారు.వారితో పాటు కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉమారాణి గ్రామస్తులు దున్న లింగయ్య,యలక రామిరెడ్డి, కొత్తపల్లి వంశీ, లంజపల్లి రవి ఆగస్టు, ఎలుగూరి నాగరాజు, ఎలుగూరి వెంకన్న, దాసరి నాగేష్, గంటెపంగు విజయ్, సమద్, దున్న శ్రీకాంత్, కలకొండ లక్ష్మయ్య, ఆనంద్, దున్న రవి, మురుకునూతల సైదులు, మామిడి రామకృష్ణ, బెల్లంకొండ నవీన్, వినోద్ లు పాల్గొన్నారు.

## బీసీ భవన్ లో ఘనంగా సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 08 (సాక్ష్యం న్యూస్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చిరంజీవి రాష్ట్ర కార్యదర్శి దసరా జయరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ స్థానిక పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన జయంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు,బలశాలి అని అన్నారు. అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు. ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముక్క్,కరణంపటేల్,భూస్వాములు స్వైర



విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ వారి ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను, భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ చేయకండి మురళి యాదవ్ కట్ల లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ కు మద్దతుగా వరంగల్ బీజేపీ శ్రేణులు

వరంగల్ (సాక్ష్యం న్యూస్ ) :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ సిట్ ముందు ఆధారాలు సమర్పించడానికి హాజరవుతున్న సందర్భంగా, వరంగల్ జిల్లా బీజేపీ కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు తరలివచ్చి సంజయ్ కు తమ మద్దతును తెలిపారు.



## పేద ప్రజల దేవుడు పండుగ సాయన్న

### యువత సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి:బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 8(సాక్ష్యం న్యూస్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ బి సి బాలుర వసతి గృహం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. స్థానిక పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన



జయంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు,బలశాలి అని అన్నారు. అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు. ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముక్క్, కరణం పటేల్,భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ వారి ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను,భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో :బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్ సార్, చంటి, గోపీచంద్, సాయి కిరణ్, జానకిరాముడు, కార్తీక్, గణేష్, జీవన్, వాసు, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన: సిపిఎం నాయకులు

చిట్యాల ఆగస్టు 8(సాక్ష్యం)
బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు తొలగించడాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట



నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేని ఓట్లను కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ,తమ అధికారాన్ని ఉపయోగించి లక్షల ఓట్లు తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ఎన్నికలను నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పై పలు అనుమానాలు ఉన్నాయని,ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పనిచేసిన తేజస్వి యాదవ్ పేరు కూడా ఓట్ల లిస్ట్ లో లేకపోవడం శోచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహా, మెట్టు నర్సింహా, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, చంద్రమౌళి,చిర్రబోయిన గట్టయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి

వరంగల్ ఆగష్టు8(సాక్ష్యం న్యూస్ ) :
ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆగస్టు 9 న గిరిజన తెగలు తమ హక్కుల కోసం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది.అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తండాలు, మండల కేంద్రాల్లో ఆగస్టు 9 నుండి 13 వరకు జరుగుతున్న జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చి. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి,గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదించిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర మతాల ప్రభావం వలనా తరతరాలుగా గిరిజను కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి,భాష, ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలన్నారు.ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు గిరిజనులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# మిర్యాలగూడలో గంజాయి పట్టివేత

## అంతరాష్ట్ర ముఠా గుట్టు రట్టు

మిర్యాలగూడ రూరల్, ఆగస్ట్ 08(సాక్ష్యం న్యూస్):
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన భూక్యా హనుమా నాయక్, సింగాల కాటం రాజు మరియు నర్సరావుపేట జిల్లా, కారంపూడి కి చెందిన మద్దూరి చంటి లు గంజాయి మరియు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, వారంతా ఒక గ్రూప్ గా ఏర్పడి వారి జల్సాల కోసం బలిమెల, ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆనంద్ గురు వద్ద నుండి గంజాయి ని కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలోనే, వీరికి గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడ కు చెందిన కొందరు వ్యక్తులు పరిచయం కాగా, వారికి కూడా గంజాయి ని బలిమెల నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మిర్యాలగూడ వారు గంజాయి ని కొని అధిక ధరలకు ఇతరులకు అమ్ముతున్నారు. తేదీ: 07.08.2025 నాడు భూక్యా హనుమా నాయక్, సింగాల కాటంరాజు మరియు మద్దూరి చంటి పోతురాజు లు రెండు గ్రూపులుగా విడిపోయి, మద్దూరి చంటి తన బైకు మీద అందాజ రెండు నుండి రెండున్నర కిలోలతో మరియు భూక్యా హనుమా నాయక్ మరియు సింగాల కాటంరాజు లు కారులో అందాజ ఐదు నుండి ఐదున్నర కిలోల గంజాయితో మిర్యాలగూడ టౌన్ కు వచ్చి వారి కస్టమర్ల కు అందజేస్తున్నారన్న నమ్మకమైన సమాచారం రాగా వారిని మరియు వారి కస్టమర్ల ను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 7.4 కిలోల గంజాయి ని, ఒక కారు, మూడు మోటార్ సైకిళ్ళు మరియు 10 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకోవడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయనైనది. నేరస్తుల వివరాలు : మద్దూరి చంటి పోతురాజు తండ్రి యాదగిరి, వయస్సు: 26 సం.లు, కులం: ముదిరాజ్, వృత్తి: డెలివరీ బాయ్,



నివాసం ఇంటి నెం.1-155-2, ఇందిరా గాంధీ కాలనీ, కారంపూడి గ్రామం మండలం, నర్సరావుపేట జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం షేక్ రియాజ్ తండ్రి లేట్ జానీమియా, వయస్సు: 20 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: కార్ డ్రైవర్, నివాసం గూడూర్ గ్రామం, మిర్యాలగూడ మండలం, మహమ్మద్ అర్షద్ అయూబ్ తండ్రి రహీముద్దీన్, వయస్సు: 25 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: బైక్ సీట్ కవర్ వర్కర్, నివాసం అహ్మద్ పురా, మిర్యాలగూడ టౌన్, మహమ్మద్ సలీం అక్తర్ తండ్రి రహీముద్దీన్, వయస్సు: 24 సం.లు, కులం: ముస్లిం, వృత్తి బైక్ సీట్ కవర్ వర్కర్ నివాసం అహ్మద్ పురా, మిర్యాలగూడ టౌన్, మహమ్మద్ జూనైద్ అలీ తండ్రి మస్తాన్ అలీ, వయస్సు: 26 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: ఫ్రూట్ బిజినెస్, నివాసం సీతారాంపురం, మిర్యాలగూడ టౌన్, షేక్ అఫ్రోజ్ తండ్రి జానీ పాషా, వయస్సు: 23 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: బైక్ మెకానిక్, నివాసం ఇంటి నెం.5-469, తాళ్ళగడ్డ, మిర్యాలగూడ టౌన్, కుర్ర సందీప్ తండ్రి లేట్ పిచ్చయ్య, వయస్సు: 21 సం.లు, కులం: యాదవ్, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం కేశవపురం గ్రామం, మిర్యాలగూడ మండలం.భూక్యా హనుమా నాయక్ రాకేశ్, నివాసం చిన్న పర్లపాయ తండ ఉప్పలపహాడ్ గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. (అబ్స్కాండింగ్) సింగాల కాటం రాజు, తండ్రి. బుగ్గయ్య, వయసు: 28 సం.లు, కులం : యాదవ్, వృత్తి: వ్యవసాయం, నివాసం. ఉప్పలపహాడ్ గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. (అబ్స్కాండింగ్) ఆనంద్ గురు, %=/శీ%. ఒడిశా స్టేట్. (అబ్స్కాండింగ్) వారి వద్దనుండి 2.2 కేజీ ల ఎండు గంజాయి. నాలుగు మొబైల్ ఫోన్లు. ఒక పల్సర్ మోటార్ సైకిల్ రికవరీ చేశారు వారిపై పలు సెక్షనల్ పై కేసు నమోదు చేశారు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ వారు నేరస్తుల వివరాలు :ఆనంద్ గురు, నివాసం ఒడిశా స్టేట్. (అబ్స్కాండింగ్) భూక్యా హనుమా నాయక్ తండ్రి రాకేశ్, నివాసం చిన్న పర్లపాయ తండ ఉప్పలపహాడ్ గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. సింగాల కాటం రాజు, తండ్రి. బుగ్గయ్య, వయసు: 28 సం.లు, కులం : యాదవ్, వృత్తి: వ్యవసాయం, నివాసం. ఉప్పలపహాడ్ గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. మద్దూరి చంటి పోతురాజు తండ్రి యాదగిరి, వయస్సు: 26 సం.లు, కులం: ముదిరాజ్, వృత్తి: డెలివరీ బాయ్, నివాసం ఇంటి నెం.1-155-2, ఇందిరా గాంధీ కాలనీ, కారంపూడి గ్రామం %డ% మండలం, నర్సరావుపేట జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. (అబ్స్కాండింగ్) మొహమ్మద్. సొహైల్ జఫ్ఫా మోడల్, తండ్రి. జావీద్, వయసు: 25 సం.లు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం. సీతారాంపురం, మిర్యాలగూడ టౌన్. మహమ్మద్. నసీరుద్దీన్ బాబా, తండ్రి గౌస్, వయసు: 29 సం.లు, వృత్తి: వెల్డింగ్ వర్క్, నివాసం ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ. షైక్ సమీర్, తండ్రి అబ్దుల్ రశీద్, వయసు: 24 సం.లు, వృత్తి: లైటింగ్ వర్క్, నివాసం. సీతారాంపురం, మిర్యాలగూడ. మహమ్మద్. సమీర్, తండ్రి యూసుఫ్, వయసు: 25 సం.లు, వృత్తి: కలెక్షన్ బోయ్, ఊరు సీతారాంపురం, మిర్యాలగూడ. ఖానాపురం శరత్, తండ్రి బాలాజీ, వయసు: 32 సం.లు, వృత్తి: లారీ డ్రైవర్, ఊరు రామచంద్రగూడెం, మిర్యాలగూడ టౌన్ వారి వాదనుండి 5.2 కేజీ ల ఎండు గంజాయి. ఆరు మొబైల్ ఫోన్లు. రెండు మోటార్ సైకిల్లు.ఒక హ్యుండాయి కారు. వారిపై ఇతర కేసుల వివరాలు :- షైక్. రియాజ్ పై భద్రాచలం %×% టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఒక యన్ డి పి ఎస్ కేసు కలదు. ఇట్టి కేసు విషయంలో ఖమ్మం సెంట్రల్ జైల్ నుండి 25 రోజులు ఉన్నాడు. ఎండీ అర్షద్ ఆయూబ్ పై 2019 మరియు 2022 లలో రెండు కొట్లాట కేసులు మిర్యాలగూడ %××% టౌన్ లో కలవు. యండి. జూనైద్ పై మిర్యాలగూడ %×% టౌన్ పోలీస్ స్టేషన్ లో 2021 లో ఒక యన్ డి పి ఎస్ కేసు మరియు ఒక కొట్లాట కేసు కలదు.

యస్ కె అఫ్రోజ్ పై మిర్యాలగూడ %××% టౌన్ లో 1 గేమింగ్ యాక్ట్ కేసు మరియు ఒక కొట్లాట కేసు కలదు. ఈ కేసును యస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి కె రాజశేఖర రాజు ఆధ్వర్యంలో ఇట్టి కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ సి.ఐ జే. సోమనర్సయ్య, మిర్యాలగూడ రూరల్ యస్.ఐ. యం. లక్ష్మయ్య, మిర్యాలగూడ %××% టౌన్ యస్.ఐ బి రాంబాబు మరియు హెడ్ కానిస్టేబుల్ ఎస్. యాదగిరి రెడ్డి, కానిస్టేబుల్స్ యల్ సూర, పి బాలకృష్ణ, ఎండీ అక్బర్ పాషా, జీ లక్ష్మయ్య, యన్ రాజ శేఖర్, సయ్యద్ సమాద్, హెచ్.జి వెంకన్న, వి మహేశ్, కె సైదులు, యన్ నాగరాజు, రాములు నాయక్ మరియు సైదా నాయక్ లను మిర్యాలగూడ డి.ఎస్.పి అభినందించారు

## శిథిలావస్థలో ఖానాపురం ప్రభుత్వ ఆసుపత్రి

### కుంగిన స్లాబ్.. పెచ్చులూడుతున్నపై కప్పు

# భయాందోళన నడుమ వైద్యం

నర్సంపేట ఆగష్టు8 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. రోజు రోజుకు పెచ్చులూడి కింద



పడుతుండడంతోహోఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. వర్షకాలం వచ్చిందంటే ప్రమాదం పొంచి ఉన్నట్టుగా కనిపిస్తోంది. చిన్నపాటి వర్షానికే గోడల నుంచి నిమ్ము వచ్చి నీరు గదిలలోకి వచ్చి నీటిమయం అవుతుంది.హోఆసుపత్రి పైకప్పు పెచ్చులూడి పడడం ,మరో వైపు వర్షపు నీటితోహోస్లాబ్హోకుంగి పోయి నీరు కురియడం ,గోడల నుంచి నిమ్ము వచ్చిన నీరు రావడంతో భవనంహోపూర్తిగా దెబ్బతింది.హోవర్షం వస్తే పైకప్పు నుండి నీరు పడటంతో పాటు మందుల గదిలో నీళ్ళు చేరుతున్నాయి. పలుమార్లు స్లాబ్ ను రిపేరు చేయించినప్పటికి ఫలితం లేదని ,స్లాబ్ కుంగిపోయి ప్రమాద భరితంగా ఉందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. కార్పోరేట్ ,ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యంహో చేయించుకునే స్థోమత లేని పేదలు ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తారు.అలాంటిహో పేదలకుహోదేవాలయం వంటి ఆసుపత్రి శిథిలావస్థకు చేరడం ,అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అప్పటి టీడీపీహోరాష్ట్ర ప్రభుత్వంహోపాలనలో ఖానాపురం ఆసుపత్రి భవన నిర్మాణానికి 1998ఆగష్టు 29న అప్పటి రాష్ట్రహోంశాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి శంఖుస్థాపన చేయగా , 2000 సెప్టెంబర్ 3 న ఆసుపత్రి భవనంనుహో ,నర్సంపేట ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి , ఎంపీ బి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించబడింది. కేవలంహో25 సంవత్సరాలకేహోఆసుపత్రి భవనం





శిథిలావస్థకు చేరడం పట్లహోనాణ్యత లోపమే కారణమని పలువురు విమర్శిస్తున్నారు. ప్రమాదం పొంచి ఉన్న ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది తోపాటు రోగులు బిక్కు బిక్కు మంటూ గడపాల్సిన పరిస్థితిహోనెలకొంది. సంబంధిత ఉన్నతాధికారు స్పందించి ఖానాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి నూతనహోభవనంహోనిర్మాణం చేపట్టి , మౌళికసదుపాయాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

నర్సంపేట, ఆగష్టు8(సాక్ష్యం న్యూస్ ):
నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో నర్సంపేట డిపో నుండి ముద్దనూరు టు వరంగల్ బస్ సర్వీస్ ను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నర్సంపేట. ముద్దనూరు టు వరంగల్ బస్ సర్వీసు గత ప్రభుత్వ హయాంలో 2021 సంవత్సరంలో ఆగిపోయిందన్నారు. ఈ కారణంగా దుగ్గొండి మండలంలోని ప్రజలకు ప్రయాణికులకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది కలిగింది. ఈ యొక్క విషయాన్ని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి తెలియజేయగా స్పందించిన ఆయన వెంటనే నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తో మాట్లాడి మళ్లీ ముద్దనూరు టు వరంగల్ బస్ సర్వీస్ ను ప్రారంభం అయ్యేలా చేశారన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన బస్ సర్వీసును ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు దుగ్గొండి మండల ప్రజలు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చుక్క రమేష్ , యూత్ జిల్లా నాయకులు వేముల ఇంద్ర దేవ్ మాజీ ఎంపీటీసీ బొల్లపెల్లి రాము , నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి , నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్ , నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులుగుల మాధవ రెడ్డి , 23 వ డివిజన్ అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్ , ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల సుడిగాలి పర్యటన

సికింద్రాబాద్,ఆగస్టు 8( సాక్ష్యం):
చిల్కానగర్ డివిజన్లోని పలు బస్తీల్లో కాలనీలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో మరియు బస్తీ వాసులతో కలిసి సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ లో నీ న్యూ రామ్ నగర్ కాలనీలో, అదేవిధంగా యాదగిరి రేషన్ షాప్ వీధిలో (10) పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు, అనంతరం శివాలయం వీధిలో బొడ్రాయి ప్రాంతంలో, పెద్ద మస్జీద్ ప్రాంతంలో మరల మైసమ్మ ఆలయం ప్రాంతంలో, తెలంగాణ తల్లి విగ్రహం వెనకాల ప్రాంతంలో, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో, మరియు నాగదేవత ఆలయ ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైన్లను, పలు సిసి రోడ్లను, మరియు సీవరేజ్ లైన్ లను పరిశీలించడం జరిగింది, అనంతరం ఎక్కువ దెబ్బతిన్న పైప్ లైన్ లను సిసి రోడ్లకు మరియు సీవరేజ్ పైప్ లైన్లకు యుద్ధ ప్రాతిపదికన నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. అనంతరం బస్తీ వాసులతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్స్ నుంచి నిధులను వెచ్చించి వీలైనంత తొందరలో పరిశీలించిన పనులు అన్నిటినీ కూడా త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతానని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, సూపర్వైజర్ ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకుండా జగన్, మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్, సకినాల ప్రసాద్, రామ్ రెడ్డి, ఎండి షఫీ, ఎండి గౌస్, సకినాల చందు,ఎండి. హమీద్,ఫరీద్, సూరజ్,మొయినుద్దీన్, బస్తీ మహిళలు శారద, చంద్రకళ, జహీదా బేగం, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**పాడేరులో పెద్ద ఎత్తున గిరిజన సంక్షేమ కార్యక్రమాలు**

**హాజరువుతున్న సిఎం చంద్రబాబు నాయుడు**

**గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**రూ.7557 కోట్లు షెడ్యూల్డ్ - ట్రైబ్ కాంపోనెంట్ కింద ఖర్చు**

అమరావతి,ఆగస్ట్ 8సాక్ష్యం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ



వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ- హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటు-లోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటు-లోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ- పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ఎ÷-లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు- చేయటంతో పాటు- ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటు-ంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు- చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు- ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ.. ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

తిరుమల,ఆగస్ట్8సాక్ష్యం): శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున



ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు.

ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు.

భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

## నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

న్యూఢిల్లీ,ఆగస్ట్8సాక్ష్యం): అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు




సంబంధించిన కేసులో రి-టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

విశాఖపట్నం,ఆగస్ట్8సాక్ష్యం): సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి



తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# జడ్పీటీసి ఓటమి భయంలో వైకాపా

## అందుకే అరాచక కార్యక్రమాలకు తెర: మండిపడ్డ మంత్రి సవిత

కడప,ఆగస్ట్ 8సాక్ష్యం): పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని మంత్రి సవిత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఇలాంటి పనులు చేసిందని అన్నారు. ఆనాడు ఎంత దారుణంగా రాక్షస పాలన చేశారో ప్రజలకు తెలుసన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీకి పులివెందుల జెడ్పీటీసీ ఓడిపోతామని భయం పట్టుకుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలు చించడం వైసీపీ నాయకుల అవివేకానికి నిదర్శనమని మంత్రి సవిత విమర్శించారు. పోలీసులను అసభ్యకరంగా మాట్లాడడం



హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయకులు పులివెందుల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై జగన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పులివెందులలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. వివేకానంద రెడ్డి జయంతికి కుటు-ంబ సభ్యులు రావాలన్న భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తామే గెలుస్తామని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

# తిరుపతిలో ఆటో డ్రైవర్ దాష్టీకం

## భక్తుడిపై దాడి చేసిన వీడియో వైరల్

తిరుమల,ఆగస్ట్ 8సాక్ష్యం): తిరుపతి రైల్వే స్టేషన్‌లో భక్తుడిపై ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన భక్తుల్లో భయాందోళనలకు కారణమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి భక్తులు తిరుమలకు వెళుతుంటారు. అలాంటి భక్తులపై శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లే ఫ్రీ బస్ స్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు దాడికి దిగారు. దాడికి సంబంధించిన వీడియోని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆటో డ్రైవర్ చెప్పిన రేటుకు భక్తుడు నిరాకరించడంతో అతడిపై తీవ్రంగా దాడి చేసి ఆటో డ్రైవర్లు గాయపరిచారు. తిరుపతి రైల్వే స్టేషన్ దగ్గర ఆటోవాలాల దందా రోజురోజుకు పెరిగిపోతుండటం గమనార్హం. తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్ల దగ్గర నుంచి శ్రీవారి మెట్టు- వరకు తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు- చేసింది. అయితే సమాచార లోపం కారణంగా భక్తుల్లో గందరగోళం నెలకొంది. ఉచిత బస్సుల -టైమింగ్ భక్తులకు తెలియకపోవడంతో శ్రీవారి మెట్టు- వరకు భక్తులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ఆటోవాలాలు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

# ఎపిలో నలుగురు జడ్జిలకు పదోన్నతి

అమరావతి,ఆగస్ట్ 8సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. పలు హైకోర్టుల్లో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న 16 మందిని పూర్తికాలం న్యాయమూర్తులుగా నియమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ సహా.. ఆరు రాష్ట్రాల్లో న్యాయమూర్తులకు పదోన్నతి ఇస్తూ.. కేంద్ర న్యాయశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

# 14మందికి ఐపిఎస్‌లుగా పదోన్నతి

అమరావతి,ఆగస్ట్ 8సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్ని-కై-నా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు- ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ- పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది.దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ- విడుదల చేసింది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

విజయనగరం,ఆగస్ట్8సాక్ష్యం): వర్షాకాలం నేపథ్యంలో అపరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సూచించారు. వర్షాకాలంలో తరచూ జలుబు, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, డెంగ్యూ, ఎలర్జీ, చికెన్‌గున్యా, ఆయాసం, శ్వాసకోశ వ్యాధులతో పాటు విరేచనాలు కూడా



అవుతాయన్నారు. అలాగే ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి వాటిని గుర్తించి తక్షణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలన్నారు. మలేరియా వస్తే చలి జ్వరం వస్తూ ఉంటుంది. డెంగ్యూ సోకితే అధిక ఉష్ణోగ్రత, తలనొప్పి, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. టైఫాయిడ్ వస్తే జ్వరం తగ్గదు. వాంతులు అవుతాయి. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వల్ల చంకలో, గజ్జల్లో తామర వస్తుందని అన్నారు. ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే స్థానికంగా వైద్యుల సహకారం తీసుకుని మందులు వాడాలని అన్నారు. వ్యాధులు దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటితో పాటు పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి బొండాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉన్నచోట దోమల లార్వా ఉత్పత్తి అవుతుంది. ప్రతి ఒక్కరూ చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే రోగాలకు దూరం కావచ్చన్నారు.

# లిక్కర్ కేసులో జగన్ అరెస్ట్ ఖాయం

## ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు

రాజమండ్రి,ఆగస్ట్8సాక్ష్యం): లిక్కర్ కుంభకోణంలో జగన్ అరెస్ట్ ఖాయమని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు రాకూడదని జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ తానే అధికారంలోకి వస్తానన్న భ్రమలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఎప్పుడు అరెస్టు అవుతారో డేట్ చెప్పలేమని, అరెస్ట్ మాత్రం ఖాయమని తెలిపారు.గత 78 ఏళ్లలో ఎప్పుడులేని విధంగా కేంద్ర ప్రభుత్వం ఏపీకి పూర్తి సహకారం అందిస్తుందని బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం హయాంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తనను ఓడించినందుకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాకూడదనే మనస్తత్వంతో మాజీ సీఎం జగన్ ఉన్నారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆరోపించారు. లిక్కర్ కేసు నిందితులు బిగ్‌బాస్ ఎవరో చెప్పినట్లు-గా సిట్ వద్ద వీడియో ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అప్పట్లో చంద్రబాబుని ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని గుర్తు చేశారు. వైసీపీ మునిగిపోయే నావ, అందుకే ఆ పార్టీ కార్యక్రమాల్లో సీనియర్ నేతలు పాల్గొనడం లేదని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గ్యాస్ సిలిండర్ పేలుడు కుటుంబాలకు పరిహారం

విశాఖపట్టణం,ఆగస్ట్8సాక్ష్యం): విశాఖ గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ సమీపంలోని ఓ వెల్డింగ్ దుకాణంలో గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురు కొన ఊపిరితో ఆసుపత్రిలో కొట్టు-మిట్టాడుతున్నారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

– రేషన్ బియ్యం ముఠా అరెస్ట్



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 8(సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద 300 క్వింటాలా అక్రమ రవాణా రేషన్ బియ్యం లారి ని వాడపల్లి పోలీస్ లు పట్టుకున్నారు గుంటూరు జిల్ల కి చెందిన కోమలపాటి శ్రీనివాస్ చామళముడి గ్రామానికి చేందిన వెంకటసుబరావు తో కలిసి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సరిహద్దులలో కిలో రేషన్ బియ్యం 11 రూపాయలకు కొని రెసిక్లింగ్ చేసి గుజరాత్ ఒరిస్సా అర్మూర్ తమిళనాడు పూదేచేరి కాకినాడ ప్రాంతాలలో కిలో 35 రూపాయల చొప్పున విక్రస్తున్నారు ఈ నెల 5న గుజరాత్ కు సుమారు 300 క్వింటాల రేషన్ బియ్యం తరలిస్తుండగా వాడపల్లి ర్ టీఏ చెకపోస్ట్ వద్ద పోలీసులకు పట్టుబడారు నిందితులు కోమలపాటి శ్రీనివాస్ వెంకటసుబరావు మహేష్ రెడ్డి శ్రీనివాస్ డ్రైవర్ మనుభాయ్ వీళ్ళని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పారారిలో ఉన్నటు పోలీసువారు తెలిపారు.

# వెలిమినేడు పిహెచ్ సిని తనిఖీ చేసిన డిఎంహెచ్





**చిట్యాల ఆగస్టు 08(సాక్ష్యం)** చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చిట్యాల లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ల్యాబ్, ఫార్మసీ రికార్డులన్నీ పరిశీలించి విధులపట్ల నిర్లక్ష్యం వహించొద్దని సిబ్బందికి సూచించారు.అనంతరం శివనేనిగూడెంలో డెంగ్యూ కేసు పేషెంటు గృహమును సందర్శించచి అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలు లార్వా రిసోర్సెస్ ని తొలగించాలని, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్న కారణంగా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.డీఎం హెచ్ వో వెంట జిల్లా టిబి కంట్రోల్ ఆఫీసర్ డా.కళ్యాణ్ చక్రవర్తి, డిఎమ్ఓ ప్రదీప్, వైద్యాధికారి డా.ఈసం వెంకటేశం, సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్ రావు,అప్తమాలజిస్ట్ అనిల్, గ్రామీణ వైద్యాధికారి డా.శివాని,ఏ ఎన్ ఎంలు స్వప్న,పుష్ప,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కట్టకొమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద బైపాస్ మూసివేత

– హుజూర్‌నగర్ ఫ్లైఓవర్ వద్ద సర్వీసు రోడ్డును వాహనదారులు ఉపయోగించుకోవాలి

– పట్టణ సీఐ శివశంకర్



**కోదాడ ఆగస్టు 8 (సాక్ష్యం)** కోదాడలో కట్టకొమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి నెం. 65 నుంచి రెండు వైపులా రాకపోకలను నిలిపివేస్తున్నట్లు పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జాతీయ రహదారి బైపాస్ వెడల్పు చేయడం వలన రోడ్డు మీదుగా కట్టకొమ్ముగూడెం రోడ్డుకు రాకపోకలు సాగిస్తుండడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున ఉత్తమ్ పద్మావతి నగగర్, ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డును రెండు వైపులా మూసివేస్తున్నట్లు వివరించారు. ప్రజలు, వాహనదారులు గమనించి హుజూర్ నగర్ ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# ట్రినిటీ విద్యాసంస్థలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు







**చౌటుప్పల్ ఆగష్టు 08 (సాక్ష్యం )** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు, డైరెక్టర్ మంజుల మాట్లాడుతూ.. రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. రాఖీ పండుగ సోదరీ సోదరుల ప్రేమానురాగాలకు ప్రతీక అని, రక్షాబంధన్ పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య విద్య ఆరోగ్య సదుపాయాలకు
# కేంద్రం భారీగా నిధులు కేటాయించాలి

– పార్లమెంట్‌లో వరంగల్ ఎంపీ కడియం కావ్య



**వరంగల్ ఆగష్టు 8 (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య విద్య, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలంటూ పార్లమెంట్ లో వరంగల్ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. ప్రధానంగా గ్రామీణ మెడికల్ కళాశాలల్లో డాక్టర్లు మరియు సిబ్బంది, అధ్యాపకుల నియామకాలు, ల్యాబ్స్, లైబ్రరీలు, హాస్టళ్లు, వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ టూల్స్ గ్రామీణ సేవలకు ప్రోత్సాహకాలు వంటి అంశాలపై వరంగల్ ఎంపీ వివరణ కోరారు.లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానం ఇచ్చారు. కొత్త మెడికల్ కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు 2023 నిబంధనల ప్రకారం తప్పనిసరి చేస్తూ అధ్యాపకుల హాజరు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. 2024%–%25లో ఎన్‌హెచ్ఎం కింద తెలంగాణకు 67.16 కోట్లు, ప్రధాన్ మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ. 208.82 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దూర ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేక భత్యాలు, నిపుణులకు గౌరవ వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర పథకం కింద తెలంగాణలోని 9 మెడికల్ కళాశాలలకు 511 పిజి సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్‌కు 92 సీట్లు కు గాను మొదటి దశల 89 సీట్లకు 7.47 కోట్లు విడుదల చేయాగ, రెండో దశలో 3 సీట్లకు 2.15 కోట్లు విడుదల చేసినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామీణ మెడికల్ కళాశాలల్లో సదుపాయాలను కల్పించడంతోపాటు సిబ్బంది కొరత లేకుండా చూడాలని ఎంపీ కోరారు. మెడికల్ కళాశాలలకు మరిన్ని ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం

– ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



**చౌటుప్పల్ ఆగష్టు 0 8 (సాక్ష్యం)** శ్రావణమాసం పర్వదిరాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా జరిపించారు. ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ నిర్వహించారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి చేశారు. ఈ వరలక్ష్మి వ్రత కార్యక్రమంలో 400 మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ చంద్రస్వామి దేవాలయం కమిటీ ధర్మకర్తల సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్,తూర్పుంటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయలక్ష్మి, చింతల కర్ణ, ఉప్పల కుసుమ, గుర్రం విమల వెంకటేశం, ట్రినిటీ విద్యాలయాల యజమాన్యం కే వి బి కృష్ణారావు, డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల, లత, నిర్మల, ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, బద్దం స్వప్న, సాధన, సింగిరెడ్డి రజిత,విశ్వనాధుల ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, వరగంటి మమత, బడుగు గౌరీశ్వరి, వీరమల్ల అశ్విని, చెరుకు జయలలిత, దాచేపల్లి లక్ష్మి, జెల్ల సుజాత,మన్నే శివరాణి, పెద్ది స్వాతి, సోమవారం లక్ష్మి, వనపర్తి పావని, లావణ్య, బాలగోని ప్రగతి, రాజపేట శ్రీలత, గంజి అనసూయ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 11న చేయూత పెన్షన్ దారుల
# సన్నాహక సభను విజయవంతం చెయ్యండి

– ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్ ఆగష్టు 08 (సాక్ష్యం )** ఆగష్టు 11 తేదీన మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గంల స్థాయి చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ చిట్యాల లో జరుగుతుందిని ఇట్టి సన్నాహక సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తు చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని, వికలాంగుల పెన్షన్ 6000/– రూపాయలు, ఇతర ఆసరా పెన్షన్లు 4000/– రూపాయలు, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/– రూపాయలను వెంటనే ఇవ్వాలని, హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహ చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సన్నాహక సభకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని కావున ఈ రెండు నియోజకవర్గాల నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నాచారం శ్రీ మహాకాలేశ్వర ఆలయంలో
# చోరి చేసిన వారిని వెంటనే పట్టుకోవాలి: బీజేపీ నేతలు



**సికింద్రాబాద్, ఆగష్టు 8 (సాక్ష్యం)** నాచారంలోని శ్రీ మహాకాళేశ్వర సహిత మహంకాళి దేవాలయ%శీ% లో రాత్రి జరిగిన హుండీ దోపిడీ గురించి నాచారం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు నాచారం బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. హిందూ దేవాలయాలపై నిత్యం జరుగుతున్న దాడులపై ఖండించి త్వరగా చర్య తీసుకొని చోరీకి పాల్పడిన ఆగంతకుడిని వెంటనే పట్టుకోవాల్సిందిగా ఇన్స్పెక్టర్ ను కోరడం జరిగింది. డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, బీజేపీ సీనియర్ నాయకులు వై. సత్యనారాయణ రావు, రాగిరి మోహన్ రెడ్డి, రవికాంత్, అభిషేక్ గౌడ్, దయాగౌడ్, సాయి గౌడ్, వెంకటేశ్వర్లు, సత్తయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని
# మర్యాదపూర్వకంగా కలిసిన శంకరయ్య కాలనీ ప్రతినిధులు



**మల్కాజిగిరి ఆగస్టు 8 (సాక్ష్యం న్యూస్)** బోయిన్పల్లి లోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మౌలాలి డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అమినుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు, డ్రైనేజీ పైపులైన్ డైవర్షన్, నాలా సమస్య పరిష్కారం, చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను వెంటనే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు న్యాయం చేయడమే తన కర్తవ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమీనుద్దీన్, సత్య నారాయణ, జోగు శ్రీను, నవాబ్, దినేష్, ఉష శ్రీ, కాలనీవాసులు శ్రీకాంత్, రామన్, కిషోర్ కుమార్, నాగరాజు, లక్ష్మీనారాయణ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం స్నేహపురి కాలనీలో డ్రైనేజీ పైపు లైన్
# పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**సికింద్రాబాద్, ఆగస్టు 8 (సాక్ష్యం)** రూ.5 లక్షల రూపాయల వ్యయంతో స్నేహపురి కాలనీ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. చాలా కాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. డ్రైనేజీ నిర్మాణం తరువాత సిమెంటు రోడ్డు వేయాలని కోరారు. దానికి కార్పొరేటర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే నిధులు మంజూరు చేయించి రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. కే జేఎన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటస్వామి, భూమయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ నుంచి డాక్టరేట్ అందుకున్న దేశపాక వెంకన్న

– ఆయన జీవిత ప్రయాణం – యువతకు మార్గదర్శకం అని పలువురు ప్రశంసలు





**సికింద్రాబాద్, ఆగస్టు 8 (సాక్ష్యం)** డా. దేశపాక వెంకన్న జీవితం పట్ల ఉన్న గౌరవాన్ని, అంబేద్కర్ స్ఫూర్తిని, గ్రామీణ నేపథ్యాన్ని, అలాగే ఆయన సాధించిన శిఖరాన్ని అందంగా ప్రతిబింబిస్తుంది.చదువు అనేది కేవలం పుస్తకాల కష్టమే కాదు, జీవిత పోరాటం. ఈ మాటలకు నిజమైన ఉదాహరణ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని మనిమద్దే అనే చిన్న గ్రామానికి చెందిన దేశపాక వెంకన్న చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయారు. జీవితపు తొలి దశలోనే తండ్రి మాయం కావడంతో, తల్లి వైపు అమ్మమ్మ ఇంటిలో ఉండి విద్యను కొనసాగించారు. చదువు పట్ల ఉండే పట్టుదల, కుటుంబానికి చేయూత అందించాలన్న ఆత్మబలం ఆయనను జీవితంలో ముందుకు నడిపించింది. చదువు పట్ల ఉన్న ఆశ, తపన, సామాజిక బాధ్యత గల దృష్టితో జీవితాన్ని మలిచారు. విద్యను ఓ ఆయుధంగా మలుచుకుని, నడకకు మార్గం లేని చోట చదువుతోనే దారి వేసుకున్న వెంకన్న జీవితం, చాలా మంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. అమ్మమ్మ ఇంటిలో ఉంటూ మనిమద్దేలో 1 నుంచి 4వ తరగతి వరకు చదువుకొని ఆపై చిత్తలూరు గ్రామంలోని సామాజిక సంక్షేమ హాస్టల్ లో ఉండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. నల్గొండలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. కానీ ఆర్థిక ఇబ్బందుల వలన సంప్రదాయ విద్యను కొనసాగించలేక, హైదరాబాద్ కి వలస వెళ్లి ఐటిఐ చేశారు. రోజూ పని చేసి, రాత్రి వేళల్లో సెక్యూరిటీ ఉద్యోగాలు చేస్తూ ఎన్నో కష్టాలను ఎదుర్కొని విద్యను కొనసాగించారు. చదువంటే కల, అవసరం, ప్రయాణం అన్నట్టు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తో ఉన్నత విద్యా అభ్యసించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేశారు. ఓయూలో ఎంఏ పూర్తి చేశారు. తర్వాత బీఈడీ చదివారు. 2008లో, "నల్గొండ జిల్లాలో ప్రజా ఆరోగ్యంపై ఫ్లోరైడ్ నీటి ప్రభావం" అనే అంశంపై పీహెచ్డీ కోసం పరిశోధన ప్రారంభించి, ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తిల్ చేశారు.సామాజిక కోణం లో ప్రజా ఆరోగ్యం పై ఫ్లోరైడ్ నీటి ప్రభావం అనే అంశం మీద మొట్ట మొదటి సారీ పరిశోధన చేసింది సోషియాలజీ డిపార్ట్మెంట్ లో వెంకన్న మాత్రమే. ఫ్లోరైడ్ ప్రాంత బాధితలకు, ప్రభుత్వ యంత్రాంగంకు ఫ్లోరైడ్ నుండి విముక్తి పొందడానికి ఈ పరిశోధన చాలా ఉపయోగపడుతుంది. 2025 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ ప్రయాణం సాదారణమైనది కాదు. ప్రతి అడుగులోనూ పోరాటం ఉంది. కానీ చదువు పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, కుటుంబం పట్ల ప్రేమ ఆయనను ఓ విజేతగా తీర్చిదిద్దాయి. ఆయనకు 26 జూలై 2025న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ లభించడం ద్వారా, ఒక చిన్న గ్రామం నుండి వచ్చిన వ్యక్తి సుస్థిరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని సంపాదించగలడు అనే నమ్మకాన్ని సమాజానికి చాటి చెప్పిన ఘనత ఆయనది ఈ సందర్భంగా డా. దేశపాక వెంకన్న తాను ఎదుర్కొన్న సవాళ్ళకు, తన విజయం వెనుక నిలిచిన ముఖ్యంగా స్వర్గీయ అమ్మమ్మకి, అమ్మకి, తన జీవిత భాగస్వామి అయిన దీప్తి గారికి, సహకరించిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, గురువులకు, మరియు తన జీవిత ప్రయాణానికి తోడైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇది కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు – ప్రతి గ్రామ యువకుడికి ఆశ, ఆదర్శంగా నిలిచే జీవన యాత్ర.

# వస్త్ర పరిశ్రమలో ఉప్పాడి మూలాంశాలను ఏకీకృతం చేసే వినూత్న పద్ధతికి ఓయూకు పేటెంట్

**సికింద్రాబాద్, ఆగస్టు 8 (సాక్ష్యం)** వస్త్ర పరిశ్రమలో పుప్పొడి మూలాంశాలను ఏకీకృతం చేసే వినూత్న పద్ధతికి పేటెంట్ మంజూరైంది.ఈ మేరకు భారత ప్రభుత్వ – పేటెంట్ కార్యాలయం అధికారిక ప్రకటన వెల్లడించింది. శివానీ చిలుకూరి, డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి సంచలనాత్మక ఆవిష్కరణ కు గాను ఈ గౌరవం దక్కింది. "వస్త్ర పరిశ్రమలో పుప్పొడి మూలాంశాలను ఏకీకృతం చేయడానికి పరాగమంజారి పద్ధతిని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బోటనీ విభాగంలో పాలినాలజీ అండ్ ప్లాంట్ సిస్టమాటిక్స్ లాబొరేటరీలో జరిగింది. ఈ నూతన ఆవిష్కరణకు గాను 13 సెప్టెంబర్ 2024 న పేటెంట్ కోసం దరఖాస్తు చేయగా.. 7 ఆగస్టు 2025 న అధికారిక మంజూరును అందుకుంది. కేవలం 11 నెలల్లోనే ప్రక్రియ పూర్తి చేసుకుని పేటెంట్ దక్కించుకోవటం... ఆవిష్కరణ కొత్తదనం, శాస్త్రీయ యోగ్యత, పారిశ్రామిక సంభావ్యతకు నిదర్శనం. పరాగమంజారి పద్ధతి అనేది ఒక వినూత్న విధానం, ఇది పాలినాలజీ–పుప్పొడి ధాన్యాల అధ్యయనం. సంక్లిష్టమైన పుప్పొడి–ఆధారిత మూలాంశాలను వస్త్ర డిజైన్లలో చేర్చడానికి... బొటానికల్ సైన్స్ ను వస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో విలీనం చేయడం ద్వారా ఈ పద్ధతి స్థిరమైన, ప్రకృతి–ప్రేరేపిత ఫ్యాషన్, ఫాబ్రిక్ సౌందర్యం కోసం కొత్త ఆవిష్కరణాలకు మార్గం చూపింది. ఈ సందర్భంగా పేటెంట్ సాధించిన పరిశోధకులు మాట్లాడుతూ... పేటెంట్ గ్రాంట్... ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన శక్తిని, పారిశ్రామిక రూపకల్పనను సుసంపన్నం చేయడానికి జీవసంబంధమైన కళారూపాల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ పద్ధతి సైన్స్, సృజనాత్మకతను మరింత ఎత్తుకు తీసుకెళ్లటమే గాక, భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకమైన, బయో–ప్రేరేపిత వస్త్ర ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ఈ మైలురాయి ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క అత్యాధునిక పరిశోధనలకు నిరంతర సహకారాన్ని, సాంప్రదాయ జ్ఞాన వ్యవస్థలను ఆధునిక పరిశ్రమ అవసరాలతో అనుసంధానించే ఆవిష్కరణలను పెంపొందించడానికి ఉపయోగ పడుతుందని అన్నారు.

# అన్నయ్య నీకు నేను రక్ష..నాకు నువ్వు రక్ష..

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ పాఠశాలలో శుక్రవారం ముందస్తు రక్షబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు విద్యార్థులకు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని స్నేహభావాన్ని, అక్క చెల్లెల అనుబంధాన్ని పండుగ విశిష్టతను వ్యక్తపరచుకున్నారు. రక్షాబంధన్ అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ అంటే కేవలం దారం మాత్రమే కాదు తోబుట్టువుల మధ్య పవిత్ర బంధానికి చిహ్నం. ఈ పండుగను పురస్కరించుకొని తమ సోదరులు సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎక్కడ ఉన్నా తోబుట్టువులు అక్కడికి చేరుకొని రాఖీలు కట్టడం సాంప్రదాయంగా వస్తుంది అని గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి




**నారాయణఖేడ్ ఆగష్టు 08( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్‌లో స్వాతంత్ర సమరయోధుడు, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు చేసిన యోధుడు పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆధ్వర్యంలో స్థానిక కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ చౌక్ వద్ద నారాయణఖేడ్ ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర అని పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వీరుడు అన్నారు. పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడని కానీ రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టేవాడన్నారు. సాయన్న 1840 నుంచి 1900 మధ్య కాలానికి చెందినవాడని, అతని తల్లి సాయమ్మ, తండ్రి అనంతయ్య అతను తెలంగాణలోని మహబూబ్ నగర్‌కు దగ్గర నవాబ్‌పేట మండలం, మెరుగోనిపల్లె గ్రామానికి చెందినవాడని అతను గ్రామీణ క్రీడల్లో ఆరితేరినవాడని 20 కేజీల గుండును అవలీలగా ఒక్కచేత్తో లేపే వాడట. ఎద్దులబండిని ఒక్క చేతితో లేపి విసిరేవాడుఅనీ,అతను పేదవర్గాలకు సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందినప్పటికీ ఆధిపత్య వర్గాల వాళ్లు బందిపోటుగా అతనిని చిత్రించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇళ్లపై పడి గోదాములు పగులగొట్టి ధాన్యం బస్తాలు బైటకు తెచ్చి పంచిపెట్టాడు సాయన్న అన్నారు. సొంతంగా ఆయుధాలు తయారుచేసుకుంటు ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ముదిరాజ్ నాయకులు ఈ కార్యక్రమంలో సత్యగామ సర్పంచ్ వెంకన్న ముదిరాజ్, ఆర్ పోతనపల్లి సర్పంచ్ కృష్ణ ముదిరాజ్,శ్రీశైలం ముదిరాజ్, బుగుడాల రవి ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, నీతి రామచందర్ ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, అంబదాస్ ముదిరాజ్, బాలు ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, మచ్చేందర్ ముదిరాజ్,కొమ్ము శ్రీనివాస్ ముదిరాజ్, లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మూసీ నదిలో యువకుడు ఘలంతు



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 8(సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం అమానగాళు శివారులో మూసి నదిలో యువకుడు ఘలంతుఅయ్యాడు శుక్రవారం సాయంత్ర%శీ% మూసిలో చేపలు చూడటానికి ముగ్గురు మిత్రులు వెళ్లారు వారిలో ఒకరు ఘలంతుయరు మద్దెబోయినా రామకృష్ణ వయసు 24 హైద్రాబాద్ నుండి తన సొంత గ్రామమైన అమానగళ్లు కు బోనాల పండుగ అని వచ్చి సాయంత్రం సుమారు 4 గంటల సమయం లో అమనగల్ శివారులో మెటబండ వద్ద మూసి నదిలో చేపలు చూడటానికి వెళ్లి కాలుజారి మూసి వాగులో పడిపోయాడు యువకుడికోసం గాలింపు చర్యలు చేపటమని యస్ ఐ వెంకటేశ్వర్లు చెప్పారు.

# తెల్లరేషన్ కార్డుతో నగదు రహిత వైద్యం: డాక్టర్ రవికుమార్




**మిర్యాలగూడ ఆగస్ట్ 08 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మి సాయి మోడరన్ హాస్పిటల్ లో... కంటి వైద్య సేవలు నగదు రహితంగా చేపడుతున్నట్లు డాక్టర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కంటి ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ ఎస్, జేహెచ్ ఎస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరూ రూపాయి ఖర్చు లేకుండా నగదు రహితంగా కంటి పరీక్షలతో పాటు ఆపరేషన్ చేయించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టు కుటుంబాలు ఈహెచ్ ఎస్, జేహెచ్ ఎస్ తో నగదు రహితంగా వైద్య సేవలు పొందవచ్చునన్నారు. 2011లో తాము ఆసుపత్రిని ఏర్పాటు చేశామని... ఇప్పటికే తమ ఆసుపత్రిలో అధునాతన పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పాలకుర్తి మండల కేంద్రంలో ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ

# వేడుకలు ఘనంగా నిర్వహించిన పాలకుర్తి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : ఆగస్టు 8** పాలకుర్తి మండల కేంద్రంలో, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి గారు మరియు శ్రీ డాక్టర్ రాజేందర్ రెడ్డి గారి వివాహ మహోత్సవ వేడుకలను శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సమాజంలోని ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గం నా జీవితంలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. నా రాజకీయ ప్రయాణానికి ప్రేరణ, బలాన్ని ఇచ్చింది ఇక్కడి ప్రజల. మీ అందరి ప్రేమ, విశ్వాసం మా దంపతులపై ఎప్పటికీ నిలిచిపోతుంది. భవిష్యత్తులో కూడా మీ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ బలపరచడానికి నా శక్తి మేర కృషి చేస్తాను. ఈ వేడుకకు హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని పేర్కొన్నారు. అలాగే శ్రీ డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ రోజు మాకు ఎంతో ఆనందదాయకమైనది. మా జీవితంలో ఈ ప్రత్యేక వేళలో మీరు అందరూ పాల్గొని ఇచ్చిన ఆశీర్వాదాలు మాకు మరింత బలాన్ని ఇస్తాయి. పాలకుర్తి ప్రజలు చూపుతున్న ఆప్యాయత, ఆదరణ మాకు గర్వకారణం. భవిష్యత్తులో ప్రజా సేవలో మరింత శ్రద్ధ పెట్టి, మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇస్తున్నాను,అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరిగాని కుమారస్వామి, వల్మిడి గ్రామపతి అధ్యక్షులు నీరటి చంద్రయ్య, సోషల్ వీరమల్ల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండోజు వేణు, భారత సొమ్ములు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళా నేతలు, యువజన నాయకులు పాల్గొన్నారు. వేడుక ప్రాంగణం పూల అలంకరణలతో, కళకళలాడింది..

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు పట్టాలు అందజేసిన మంత్రి పొంగులేటి







**హనుమకొండ (సాక్ష్యం న్యూస్) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 30 డివిజన్ బాలసముద్రంలో నిర్మించిన రెండు పడకల ఇండ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం రోజున ఎంతో అట్టహాసంగా సాగింది.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, కమిషనర్ చౌహత్ బాజ్ పాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు ,శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ,నగర మేయర్ గుండు సుధారాణి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పాల్గొన్నారు. తొలుత మంత్రి అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్, కాలనీలలో నిర్మించిన రెండు పడకల ఇళ్లలో వికలగులకు ఇళ్లను కేటాయించి కొబ్బరికాయ కొట్టి ,శంకుస్థాపన చేశారు.ఇళ్ల ఆవరణ మొక్కలు నటి లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో 592 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ%ౌ %గత ప్రభుత్వం హయాంలో నిర్మాణం జరిపించినప్పటికీ సుమారు 500 మంది లబ్ధిదారులను నానా ఇబ్బందులు గురి చేసిన మాట వాస్తవం కాదా అన్నారు.కేవలం గత పాలకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేద ప్రజలను ఆయుధంగా వాడుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం లో నాయకులు ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు కానీ కోట్ల రూపాయలు లబ్ధిదారుల నుండి దండుకొన్నారు. నేడు నాకు ఎటువంటి ఓటు బ్యాంకు అవసరం లేకుండా చరిత్రలో నిలిచిపోయేలా పట్టాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు ఇస్తామని డబ్బులు తీసుకున్న వారికి నేను అండగా ఉంటా మీరు ఎవరెవరికి డబ్బులు ఇచ్చారో నాకు చెప్పండి.ఉన్న ఇండ్లకంటే మూడంతలు డబ్బులు వసూలు చేసిన ఘనత వారిది.మేము అర్హతే కొలమానంగా చేసుకొని బి ఆర్ ఎస్,బీజేపీ,కాంగ్రెస్ అని చూడలేదు.ఎవరి వద్దకూడా డబ్బులు తీసుకున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. పదేళ్లుగా పెండింగ్ ఉన్న పంపిణీ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయం పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని అయిన కూడా ప్రజలు గెలిపించిన ప్రతినిధిగా నేను ఈ కార్యక్రమాన్ని పేద ప్రజలకోసం చేస్తున్నానని తెలిపారు.ఇల్లు కేటాయింపు కోసం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు.జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి పశ్చిమ నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని కోరారు.గత పాలకుల చేతిలో వరంగల్ నగరం చాలా వెనుకబడి ఉందన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడతూ%ౌ %500 ఇళ్లను చూపి కోట్లను దండుకున్నారు. ఇళ్లను చూపించి రాజకీయం చేసిన బి ఆర్ ఎస్ నేతలు.. రెండు కారణాలతో ఆనాటి ప్రభుత్వం కట్టిన ఆరు సంవత్సరాలలో ఇళ్లు మంజూరు చేయలేదు. ముఖ్యమంత్రి సూచన,సలహాలతో పార్టీలకు అతీతంగా ప్రజలు కోసం ముందుకు వచ్చిన ఘనత ఎమ్మెల్యే నాయిని ది అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించారు. 592 ఇళ్లలో నూరు శాతం నికార్సైన లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ చేశారు. పట్టణంలోనే చాలా విలువగలిగిన ప్రాంతంలో ఇళ్లను మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఇంకా అర్హులు కొంత మంది ఉన్నారని చెప్తున్నారు. అతి కొద్దిరోజుల్లో వారికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా లబ్ధి చేకూరుస్తాం. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్లు కాకుండా మరిన్ని కావాలని కోరుతున్నారు. ఇద్దరు జిల్లా కలెక్టర్లు వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. 18 నెలల్లో ఈ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని ,అభివృద్ధిని సమపాళిగా అమలు చేస్తున్నాం. జోడెడ్ల మాదిరిగా పేదవారికి అండగా ఉండాలని,పేద వారికి హక్కుల చేర్చుకోవాలని చూస్తున్న ప్రభుత్వం అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సోదర సోదరీమణుల అనుబంధానికి చిహ్నం “రక్షాబంధన్ “





**నర్సంపేట ఆగష్టు 8 (సాక్ష్యం న్యూస్ ) :** సంస్కృతిలో సోదర సోదరీమణుల అనుబంధాన్ని గుర్తుచేసే పండుగలలో ముఖ్యమైనది 'రాఖీ పండుగ' ('రక్షాబంధన్' ). ఈ పర్వదినం ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకోవడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ పండుగలో సోదరి, తన సోదరుడికి రాఖీ కట్టి ఆయురారోగ్యాలతో పాటు రక్షణ కోసం ప్రార్థిస్తుంది. సోదరుడు సోదరి సంక్షేమానికి అవసర సమయంలో అండగా ఉండేందుకు మాటిస్తాడు. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఈ పండుగ వేల సంవత్సరాలుగా భారతీయ జనజీవనంలో భాగమైంది. 2025లో జరగబోయే రాఖీ పండుగ మరింత విశిష్టతను సంతరించుకుంది. ఎందుకంటే ఈసారి 95 ఏళ్ల తర్వాత ఒక అరుదైన యోగం ఏర్పడనుంది. 1930లో ఏర్పడిన రాఖీ పండుగ సమయాలే.. మళ్లీ 2025లో ఆగస్టు 9న పునరావృతం కానున్నాయని జ్యోతిష్య పండితులు , ఖానాపురం రామాలయ అర్చకులు శివప్రసాద్ శాస్త్రీ చెబుతున్నారు.

**2025 రాఖీ పండుగ తేదీ ముహూర్తాలు**

పంచాంగం ప్రకారం.. ఈ ఏడాది శ్రావణ పౌర్ణమి తిథి ఆగస్టు 8న మధ్యాహ్నం 2:12 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 9న మధ్యాహ్నం 1:24 గంటలకు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో రాఖీ పండుగను ఆగస్టు 9న శనివారం నిర్వహించడం ఉత్తమం. అంతేకాకుండా ఈరోజున చాలా అరుదైన శుభయోగాలు ఏర్పడుతున్నాయి.

**2025లో ఏర్పడే ముఖ్యమైన యోగాలు :**

సర్వార్థ సిద్ధి యోగం : ఉదయం 5:47 గంటల నుండి మధ్యాహ్నం 2:23 వరకు శ్రవణ నక్షత్రం : అదే రోజు మధ్యాహ్నం 2:23 వరకు సౌభాగ్య యోగం : ఆగస్టు 9 నుండి ఆగస్టు 10 వరకు శోభన యోగం : సాయంత్రం తర్వాత ప్రారంభంఈ యోగాలు ఒకే రోజున ఏర్పడటం రాఖీ పండుగకు చాలా శుభప్రదంగా భావించబడుతోంది. ఇవి ఇష్టదైవాన్ని పూజించడానికి, శుభ కార్యాలను ప్రారంభించడానికి అనుకూలమైన సమయాలుగా జ్యోతిష్య పండితులు , ఖానాపురం రామాలయ అర్చకులు శివప్రసాద్ శాస్త్రీ చెబుతున్నారు. 2025 ఆగస్టు 9న రాఖీ కట్టడానికి ఉత్తమ ముహూర్తం ఉదయం 5:21 గంటల నుంచి (6గంటల నుంచి -7 :30 వరకు మినహాయించి) మధ్యాహ్నం 1:24 గంటల వరకూ. ఈ సమయం శుభ ఫలితాలను ఇచ్చే ముహూర్తంగా పంచాంగాలు చెబుతున్నాయన్నారు. ఈ సమయంలో రాఖీ కడితే సోదరుడు ఆయురారోగ్యంతో ఉండటమే కాకుండా, కుటుంబానికి సుభిక్షత దక్కుతుందని విశ్వాసం.

**లక్ష్మీ నారాయణ పూజ - రాఖీ పండుగ ప్రత్యేకత**

ఈసారి రాఖీ పండుగను లక్ష్మీ నారాయణ పూజతో ప్రారంభిస్తే దశదిశల నుండి శుభవార్తలు వస్తాయని పండితులు చెబుతున్నారు. శ్రవణ నక్షత్రం, సర్వార్థ సిద్ధి యోగం వంటి శుభ సమయాల్లో ఈ పూజను చేయడం వల్ల దారిద్ర్య నివారణ, సౌభాగ్యం, ఆరోగ్యం, కుటుంబ సమృద్ధి లభిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి.

**95 ఏళ్ల తర్వాత వచ్చిన అరుదైన సమయాలు, ప్రత్యేకత**

ఇప్పటివరకు శ్రావణ పౌర్ణమి రోజున పైన చెప్పిన అన్ని యోగాలు కలసి రావడం 1930లో మాత్రమే జరిగింది. మళ్లీ అదే సమయంలో, అదే నక్షత్రం, అదే తిథి, అదే యోగాలు కలగడం 2025లో మొదటిసారిగా జరుగుతోంది. ఇది భక్తులకు, కుటుంబాలకు, ధార్మిక చైతన్యానికి, సమాజానికి ఎంతో శుభప్రదంగా మారుతుంది.

**రాఖీ పండుగ బంధానికి బలమిచ్చే చిహ్నం**

రాఖీ కేవలం ఒక దారం కాదు.. అది బంధానికి బలమిచ్చే చిహ్నం. ఈ పండుగ ఒకరికొకరు గౌరవం, విశ్వాసం, ప్రేమను చాటే రోజు. చెల్లెలు చేతుల్లో రాఖీతో పాటు ప్రేమను, ఆశీస్సులను చుట్టి సోదరునికి బహుమతిగా అందిస్తే, సోదరుడు తన వంతు భరోసా, రక్షణను ఇవ్వాలని ప్రమాణం చేస్తాడు. ఈ పర్వదినం ద్వారా నేటి యువతకు, కుటుంబ సభ్యులకు పరస్పర బంధం యొక్క విలువను గుర్తు చేస్తోంది.

# నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ రాఖీపండుగ శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, ఆగస్టు 8 (సాక్ష్యం)** నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఆడబిడ్డల ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్ అని వారు పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశామని చెప్పారు. నగర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ అందరూ జరుపుకోవాలని కోరారు.

# భారీ వర్ష దృశ అప్రమతమైన జిల్లాకలెక్టర్



**మిర్యాలగూడ రూరల్ ఆగష్టు 8(సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా హాలియా న 17 వ మైలు రాయి వద్ద శుక్రవారం వారు హాలియా, అలాగే 42 వ మైలు రాయి దేవులపల్లి వద్ద నాగార్జున సాగర్ ఎడమకాలువ ఎస్కేప్ ఛానెల్స్ ను పరిశీలించారు. అత్యవసర పరిస్థితులలో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలన్నారు. నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే, అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.




# టెస్టు ర్యాంకింగ్స్ లో దిగజారిన గిల్ ర్యాంకు!?

ఇంగ్లాండ్ తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ గడ్డపై రాణించలేడని, అతని అత్యధిక స్కోరు కేవలం 30 మాత్రమే అని ఎద్దేవా చేసిన వారికి, తన బ్యాటింగ్ తో సమాధానమిచ్చాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలతోపాటు 754 పరుగులు సాధించి, సిరీస్ లీడింగ్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అలాగే ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన టీమిండ్షియా కెప్టెన్ గా కూడా గిల్ రికార్డులకెక్కాడు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో తన ర్యాంకు దిగజారింది. ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయాడు. ఇందుకు గల కారణం.. అతను ఐదో టెస్టులో విఫలం కావడమేనని తెలుస్తోంది. ఈ టెస్టులో కేవలం 32 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఏకంగా టాప్-9 నుంచి 13కి పడి పోయాడు. అయినా కూడా ఈ మ్యాచ్ లో ఇండియా ఆరు పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసి, సిరీస్ ను 2-2తో సమం చేసింది.ఇక ఈ సిరీస్ లోనే ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ గా నిలిచిన మహ్మద్ సిరాజ్.. లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఆఖరి టెస్టులో ఒక ఫైఫర్ తో సహా తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. తాజాగా ప్రకటించిన ర్యాంకుల్లో 15వ ర్యాంకును దక్కించుకున్నాడు. అదే టెస్టులో విశేషంగా రాణించిన మరో పేసర్ ప్రసిధ్ కృష్ణ కూడా తన కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. తను 59వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక ఈ సిరీస్ లో ఐదో టెస్టులో ఆడిన గస్ అట్కిన్సన్ టాప్ -10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకోగా, ఇంగ్లీష్ లీడింగ్ వికెట్ టేకర్ జోష్ టంగ్ కూడా కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. మరోవైపు ఐదో టెస్టులో సెంచరీతో దుమ్ము రేపిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకన్నాడు. ఈ సిరీస్ లో తొలి టెస్టులో శతకం బాదిన ఈ యువ ఓపెనర్.. ఆ తర్వాత కీలకమైన ఐదోటెస్టు రెండో ఇన్నింగ్స్ లోనూ సెంచరీని బాదాడు. నిజానికి ఈ టెస్టులో టాప్ స్కోరర్ తనే. ఈక్రమంలో అటు ఆస్ట్రేలియా, ఇటు ఇంగ్లాండ్ లోనూ ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా గుర్తింపు పొందాడు. ఇప్పుడీ టాప్-5 ర్యాంకుతో తనలో మరింతగా ఆత్మవిశ్వాసం పొందిందనడలో సందేహం లేదు. జో రూట్, హేరీ బ్రూక్ వరుసగా తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.

## జడేజా నిలకడైన బ్యాటర్..

### జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించిన బ్యాటర్ అని కొనియాడాడు. ఐదు టెస్టుల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రవీంద్ర జడేజా 10 ఇన్నింగ్స్‌ల్లో 86 సగటుతో 516 పరుగులతో రాణించాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం ఉంది. మరోవైపు శుభ్‌మన్ గిల్ 754 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓ టెస్ట్



సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. దాంతో ఈ సిరీస్ 2-2తో సమమైంది. తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అజయ్ జడేజా.. శుభ్‌మన్ గిల్ కంటే రవీంద్ర జడేజా మెరుగ్గా, నిలకడగా రాణించాడని కొనియాడాడు. ' రవీంద్ర జడేజా గురించి ఏం చెప్పాలి? అతను ఏం చేయగలడో అది చేశాడు. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేశాడు. అతను అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడని అందరూ కొనియాడుతున్నారు.జడేజా 500 ప్లస్ రన్స్ చేశాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే నిలకడగా రాణించాడు. అతను నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఔట్ అవ్వలేదు. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల్లో మాత్రమే త్వరగా ఔటయ్యాడు. రవీంద్ర జడేజా ప్రదర్శనతోనే టీమిండియా ఈ సిరీస్‌ను సమం చేసుకుంది. లార్డ్స్ టెస్ట్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి టెస్ట్‌లో మెరుగ్గా ఆడాడు.'అని అజయ్ జడేజా చెప్పుకొచ్చాడు.



# గాయంతో ఆసియా కప్ కు రిషబ్ పంత్ దూరం

ఆసియా కప్ 2025 మొదలవడానికి కేవలం ఒక నెల మాత్రమే సమయం ఉంది. ఈ లోగా క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి తప్పుకుంటున్నారని సమాచారం. ఆసియా కప్ మాత్రమే కాకుండా, దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు ఈ గాయం అయింది. ఆ మ్యాచ్‌లో గాయంతోనే బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ సాధించినా, చివరి టెస్టుకు ఆయన దూరమయ్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, పంత్ ఆసియా కప్‌కు దూరంగా ఉండనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన ఒక బంతి రిషభ్ పంత్ కుడి కాలి బొటనవేలికి బలంగా తగిలింది. రివర్స్ షాట్ ఆడబోయినప్పుడు ఈ గాయం జరిగింది. గాయం తర్వాత పంత్ మైదానాన్ని వీడారు. స్కానింగ్‌లో ఆయన బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. అయినప్పటికీ, ధైర్యంగా బ్యాటింగ్‌కు వచ్చి కీలకమైన హాఫ్ సెంచరీ సాధించారు. దీని తర్వాత ఐదో టెస్టుకు ఆయన దూరమయ్యారు. వైద్య నిపుణుల ప్రకారం.. పంత్ కోలుకోవడానికి దాదాపు 6 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగానే సెప్టెంబర్‌లో జరిగే ఏషియా కప్‌కు ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. అక్టోబర్ 2 నుంచి మొదలయ్యే వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టం అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. రిషభ్ పంత్ ఆస్ట్రేలియా పర్యటనతో తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది.

ఒకవేళ ఆ పర్యటనకు కూడా పంత్ అందుబాటులో లేకపోతే, దాని తర్వాత భారత్‌కు వచ్చే దక్షిణాఫ్రికా జట్టుతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో ఆయన తిరిగి మైదానంలోకి వచ్చే అవకాశం ఉంది.

**ఏషియా కప్‌లో భారత్ షెడ్యూల్:**

సెప్టెంబర్ 10: వర్సెస్ యూఏఈ (దుబాయ్)
సెప్టెంబర్ 14: వర్సెస్ పాకిస్తాన్ (దుబాయ్)
సెప్టెంబర్ 19: వర్సెస్ ఒమన్ (అబుదాబి)




## అదృష్టంతోనే ఓటమి నుంచి ఇంగ్లండ్ గట్టెక్కింది

### ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మాంటీ పనేసర్

భారత్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ అదృష్టంతోనే ఓటమి తప్పించుకుందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మాంటీ పనేసర్ అన్నాడు. లార్డ్స్ టెస్ట్‌లో లక్కీగా ఇంగ్లండ్ గెలిచిందని, ఈ మ్యాచ్‌లో భారత్ గెలవాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఈ ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీని భారత్ 2-2తో సమం చేసుకున్న విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శనతో టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. ఆఖరి వికెట్‌గా సిరాజ్ వెనుదిరగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. తాజాగా ఈ సిరీస్ ఫలితంపై మాట్లాడిన మాంటీ పనేసర్.. భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఐపీఎల్ ముగిసిన వెంటనే టీమిండియా.. ఇంగ్లండ్ పర్యటనకు వచ్చింది. ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. అసాధారణ బ్యాటింగ్‌తో నాలుగో టెస్ట్‌ను భారత్ డ్రా చేసుకుంది. లార్డ్స్‌లో గెలిచే మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో సిరాజ్ ఔటవ్వడంతో లక్కీగా ఇంగ్లండ్ గెలిచింది.ఓవల్ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో భారత్ అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా ఆఖరి రోజు మేఘావృతమైన పరిస్థితుల మధ్య భారత బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఆ రోజు అన్నీ భారత్‌కు అనుకూలించింది.



టీమిండియా ఆటతీరు చాలా మెరుగుపడింది. ఓవల్ విజయంతో ఈ సిరీస్ సమమైనా విజేత భారత్ అనే ఫీలింగ్ కలిగింది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇంగ్లండ్ సునాయసంగా విజయం సాధిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఈ సిరీస్‌ను సమం చేసుకొని భారత జట్టు తమ బలాన్ని ప్రదర్శించింది. బుమ్రా లేకున్నా భారత్ విజయాలు సాధించడం ప్రారంభించింది. భవిష్యత్తులో సిరాజ్ చుట్టూ బౌలింగ్ యూనిట్'అని పనేసర్ చెప్పుకొచ్చాడు.

# ఆసియాకప్ లో పలువురు ఆటగాళ్లు ఆడటంపై సందిగ్ధత!?

ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన సంగతి తెలిసిందే. 2-2తో సిరీస్ సమం చేయడంతోపాటు సిరీస్ లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఓవరాల్ గా 33 సెషన్లలో భారత్ ఆధిక్యం దక్కించుకోగా. ఇంగ్లాండ్ కేవలం 21 సెషన్లకే పరిమితమైంది. మరో 18 సెషన్లలో ఇరుజట్లు ఉమ్మడిగా ఆధిక్యంలో నిలిచాయి. అయితే ఈ సిరీస్ లో విశేషంగా రాణించిన కొంతమంది భారత స్టార్లు వచ్చే నెల నుంచి జరగబోయే ఆసియాకప్ లో ఆడటం లేదు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఇంగ్లాండ్ పై 3 టెస్టులు మాత్రమే ఆడిన బుమ్రా.. 14 వికెట్లతో రాణించాడు. తనను మెయిన్ గా టెస్టులకు, అదికూడా ముఖ్యమైన సిరీస్ లలోనే ఆడిస్తుండటంతో టీ20 ఫార్మాట్ లో జరుగుతున్న ఆసియాకప్ కు తను దూరమయ్యే అవకాశముంది. హెడ్ కోచ్ గా గౌతం గంభీర్ శకం మొదలయ్యాక, టీ20లలో యువరక్తంతో ఉరకలెత్తుతోంది. ఈ క్రమంలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఓపెనింగ్ పొజిషన్ లో చోటు దక్కడం లేదు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ కుదురుకోవడంతో ఫస్ట్ చాయిస్ ఓపెనర్లుగా వారినే ఆడిస్తున్నారు. కాస్త స్లోగా ఆడే గిల్.. టీ20 ప్రణాళికల్లో ప్రస్తుతానికి లేదు. అలాగే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కు తను కెప్టెన్ గా ఎన్నికవడంతో ఆసియాకప్ నుంచి తను తప్పుకోక తప్పదు. తను కూడా ఓపెనర్ కాబట్టి, ప్రస్తుతానికి ఓపెనింగ్ పొజిషన్ లో ఖాలీ లేకపోవడంతో తను ఆసియా కప్ లో ఆడలేదు. అలాగే తను వెస్ట్ జోన్ కు ఎంపికవడంతోపాటు దులీప్ ట్రోఫీలో ఆడటంతో జైస్వాల్ ఆసియా కప్ ను మిస్సవ్వక తప్పదు. 2022 ప్రపంచకప్ తర్వాత టీ20 జట్టులో రాహుల్ అంతగా ఆడటం లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ శాంసన్ ఆడుతుండటంతో తనకు చాన్స్ దొరకడం లేదు. అలాగే రిజర్వ్ లుగా ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మ ఉండటంతోపాటు వయసు పైబడటం కూడా రాహుల్ ను ఈ ఫార్మాట్ కు దూరం చేస్తోంది. అయితే ఐపీఎల్లో తను ఈ ఏడాది 500ంకుపైగా పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ .. ఆసియా కప్ కు కూడా దూరమవడం ఖాయం. అయితే గత కొంతకాలంగా తను టీ20 ప్రణాళికల్లో లేడు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ ఉండటంతో పంత్ కు చాన్స్ దక్కడం లేదు. అయితే టెస్టుల్లో మాత్రం పంతే ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా ఉన్నాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్లో పేలవ ఫామ్ రిత్యా, కొంతకాలంపాటు టీ20ల్లో జాతీయ జట్టు తరపున చోటు దక్కక పోవచ్చు.

## సిరాజ్ గాయపడకుండా కాపాడుకోవాలి

### టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్

ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించి.. బుమ్రా లేకపోయినా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మహ్మద్ సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్. ఇప్పుడు టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత, భారత మాజీ ఆటగాడు మహ్మద్ సిరాజ్ గురించి పెద్ద ప్రకటన చేశాడు. మహ్మద్ సిరాజ్ గాయపడకుండా కాపాడాలని టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్ టీమిండియా మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించాడు. ఆర్పీ సింగ్ మాట్లాడుతూ.. ఫాస్ట్ బౌలర్లకు గాయాలు కావడం చాలా పెద్ద ప్రమాదం అని అన్నాడు. ఎందుకంటే వారు చాలా తక్కువ సమయంలో చాలా మ్యాచ్‌లు ఆడారు. బుమ్రా వర్క్‌లోడ్‌ను మ్యానేజ్ చేసినట్లే, సిరాజ్ వర్క్‌లోడ్‌ను కూడా మ్యానేజ్ చేయాలి. సిరాజ్ కూడా ఇప్పుడు బుమ్రా లీగ్‌లోకి వచ్చాడు. అతను గాయపడకుండా కాపాడుకోవాలి. మనం అతని పనిభారాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అతను నిజంగా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్ట్ మ్యాచ్‌ల్లో మొహమ్మద్ సిరాజ్ 23 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. తొలిసారిగా మొహమ్మద్ సిరాజ్ ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా గురించి మాట్లాడుతూ ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా ఫిట్‌గా లేనందున మూడు టెస్ట్‌లలో మాత్రమే పాల్గొంటారని ధృవీకరించారు. అతను మొదటి, మూడవ, నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లలో పాల్గొన్నాడు.ఐదవ టెస్ట్ మ్యాచ్‌లో మొహమ్మద్ సిరాజ్ మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. దీని కారణంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య టెస్ట్ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ గెలవడానికి ఇంగ్లాండ్ 374 పరుగులు అవసరమైన టైమ్‌లో వారు 367 పరుగులు మాత్రమే చేయగలిగారు.




## చెన్నైకి గుడ్ బై చెప్పనున్న అశ్విన్!

2026 ఐపీఎల్ సీజన్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ట్రేడింగ్‌పై రోజుకో చర్చ తెరపైకి వస్తుంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు నిర్ణయించుకున్నాడని రీసెంట్‌గా వార్తలు రాగా, సీనియర్ ప్లేయర్లు రవిచంద్రన్ అశ్విన్ కూడా అదే బాటలో నడిచేందుకు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా అతడు కూడా తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి రిక్వెస్ట్ చేశాడనని సమాచారం. రవిచంద్రన్ అశ్విన్ తనను రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. అయితే దీనిపై అశ్విన్ నుంచి గానీ లేదా ఫ్రాంచైజీ నుంచి గానీ, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఐపీఎల్ తొలి ఎడిషన్ నుంచి ఆడుతున్న అశ్విన్, 2008 నుంచి 2015 వరకు చెన్నైతోనే ఉన్నాడు. ఆ తర్వాత దాదాపు తొమ్మిది సీజన్లలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె సూపర్ జెయింట్స్ తదితర జట్లకు ఆడాడు. ఇక దాదాపు పదేళ్ల తర్వాత ఈ సీజన్‌లోనే అశ్విన్ చెన్నైలో చేరాడు. అశ్విన్‌ను చెన్నై 2024లో జరిగిన మెగావేలంలో రూ.9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. 2025 సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 7 వికెట్లే తీసి నిరాశపర్చాడు. అయితే ఇప్పుడు చెన్నై నుంచి వెళ్లిపోయి, రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాలను అనుకుంటున్నట్లు సమాచారం.



# ఘనంగా సుఖకర్త ఫిలింస్, గౌరీ ఫిలింస్ ప్రొడక్షన్ నెం.1 మూవీ "పెళ్లిలో పెళ్లి" టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్

గౌరి ఫిలింస్ తో కలిసి సుఖకర్త ఫిలింస్ ప్రొడక్షన్ నెం.1గా "పెళ్లిలో పెళ్లి" చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో శివ సాయిరిషి, సంస్కృతి గోరే, విష్ణు ప్రియ, ఉమా మహేశ్వరరావు, తనికెళ్ల భరణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గణేష్ కోలి నిర్మిస్తున్న "పెళ్లిలో పెళ్లి" సినిమాకు శ్రీకాంత్ సంబరం దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. గురువారం ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ తో పాటు బ్యానర్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి, యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ – "పెళ్లిలో పెళ్లి"లో సినిమా ఈవెంట్ జరుగుతుంటే బయట కుండపోత వర్షం కురుస్తోంది. ఆ పరమేశ్వరుడు గంగ రూపంలో ఆశీర్వాదం పంపించాడు అనిపిస్తోంది. ఈ సినిమా బ్యానర్ పేరు సుఖకర్త..అంటే సుఖాన్ని అందించేవాడు అని అర్థం. దర్శకుడు శ్రీకాంత్ కొద్దిరోజుల క్రితం ఈ సినిమా కోసం అప్రోచ్ అయ్యాడు. షోలాపూర్ లో సినిమా చేస్తున్నామని చెప్పాడు. అక్కడ తెలుగు వాళ్లు చాలా మంది ఉంటారు. నన్ను ఈ టీమ్ ఎంతో గౌరవంగా చూసుకున్నారు. పెద్దలను గౌరవించడం అనే గొప్ప గుణం వీళ్లందరిలో కనిపించింది. గణేష్ కోలి లాంటి ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ కు సక్సెస్ వస్తే మరిన్ని మంచి చిత్రాలు యంగ్ స్టర్స్ తో నిర్మిస్తారు. ఆయన "పెళ్లిలో పెళ్లి" సినిమాతో హిట్ అందుకుని బాలీవుడ్ లో సినిమాలు చేసేంతగా ఎదగాలని కోరుకుంటున్నా. డైరెక్టర్ శ్రీకాంత్ సంబరం ప్రతిభావంతుడు. హైదరాబాద్ లో సినిమా చేయడం సులువే కానీ షోలాపూర్ కు 24 క్రాఫ్టుల వాళ్లను తీసుకెళ్లి చాలా స్పీడ్ గా సినిమా రూపొందించాడు. అతనికి కూడా మంచి ఫ్యూచర్ ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎల్ రాజా మాట్లాడుతూ – "పెళ్లిలో పెళ్లి" సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాకు మంచి కథ కథనాలతో పాటు పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కుదిరాయి. ఈ సినిమాకు పనిచేసే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ గణేష్ కోలి గారికి థ్యాంక్స్. కంప్లీట్ ఎంటర్ టైనింగ్ మూవీ ఇది. ఈ సినిమాలో తనికెళ్ల భరణి గారు ఒక ఇంపార్టెంట్ రోల్ చేశారు. నెక్ట్స్ రాబోయే ఈవెంట్స్ లో ఈ చిత్రం గురించి మరింతగా మాట్లాడుతా. అన్నారు.



హీరోయిన్ సంస్కృతి గోరే మాట్లాడుతూ – "పెళ్లిలో పెళ్లి" సినిమా మా అందరికీ ఎంతో ఇంపార్టెంట్. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతకు థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా పట్ల మేమంతా ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మీ అందరినీ ఆకట్టుకునేలా "పెళ్లిలో పెళ్లి" సినిమా ఉంటుంది. మీ సపోర్ట్ మా టీమ్ కు ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటి దివిజ మాట్లాడుతూ – "పెళ్లిలో పెళ్లి" సినిమాలో నటించే అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా మా ప్రొడ్యూసర్ గణేష్ కోలి గారు లేకుంటే ఇంత గ్రాండ్ గా రెడీ అయ్యేది కాదు. ఈ టీమ్ తో కలిసి వర్క్ చేసిన ఎక్స్‌పిరియన్స్ మర్చిపోలేను. "పెళ్లిలో పెళ్లి" అనే మంచి మూవీతో మీ ముందుకు త్వరలోనే రాబోతున్నాం. అన్నారు.

హీరో శివ సాయిరిషి మాట్లాడుతూ – మా మూవీ ఈవెంట్ కు వచ్చి సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. భరణి గారికి, ఆకాష్ జగన్నాథ్ అన్నకు థ్యాంక్స్. నన్ను ఈ వేదిక మీద చూసి మా అమ్మ సంతోషిస్తోంది. ఈ సినిమా చేసేందుకు నాకు మా ప్రొడ్యూసర్ గణేష్, డైరెక్టర్ శ్రీకాంత్ ఎంతో సపోర్ట్ చేశారు. షోలాపూర్ నాకు మరో ఇల్లులా మారింది. ఈ టీమ్ అంతా ఫ్యామిలీ మెంబర్స్ అయ్యారు. ఎంఎల్ రాజా గారు మంచి సాంగ్స్ ఇచ్చారు. మా మూవీ గురించి నెక్ట్స్ ప్రెస్ మీట్స్ లో మాట్లాడుతా, త్వరలోనే రిలీజ్ కు వస్తున్న మా "పెళ్లిలో పెళ్లి" సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ గణేష్ కోలి మాట్లాడుతూ – మేము మహారాష్ట్రలో ఉంటాం కానీ తెలుగు సినిమాలు చూస్తుంటాం. తెలుగు భాషను అభిమానిస్తాం. తెలుగులో తెరకెక్కే కుటుంబ కథా చిత్రాలంటే చాలా ఇష్టపడతాం. సినిమా మేకింగ్ మీద అభిరుచితో "పెళ్లిలో పెళ్లి" చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశాను. ఈ సినిమా రూపకల్పన బాధ్యత మొత్తం మా దర్శకుడు శ్రీకాంత్ చూసుకున్నారు. ఈ కథలో ట్విస్ట్ ఏంటనేది ఇంకా నాకు కూడా రివీల్ చేయలేదు. నేనూ మీతో పాటే థియేటర్స్ లో చూడబోతున్నా. ఈ టీమ్ అందరికీ మంచి పేరు రావాలి, గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నా. అన్నారు.

డైరెక్టర్ శ్రీకాంత్ సంబరం మాట్లాడుతూ – మా ఈవెంట్ కు పిలవగానే వచ్చిన ఆకాష్ జగన్నాథ్ గారికి థ్యాంక్స్. ఆయనను ఇన్వైట్ చేసేప్పుడు నేను దేవుడిలా భావించే పూరి జగన్నాథ్ గారిని కలిశాను. షోలాపూర్ కు తెలుగు వాళ్లు వెళ్లి వందేళ్లవుతోంది. కానీ అక్కడి నుంచి ఒక తెలుగు సినిమాను చేసింది మాత్రమే మేమే. నేను గణేష్ మండపం దగ్గర ప్రొడ్యూసర్ గణేష్ కోలి గారిని కలిశాను. ఇప్పుడు పోస్టర్ లాంఛ్ ఈవెంట్ చూస్తుంటే ఆ వినాయకుడే మమ్మల్ని ఇక్కడిదాకా నడిపించాడని అనిపిస్తోంది. భరణి గారు మా మూవీలో కీ రోల్ చేశారు. ఈ చిత్రం మా అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ. ఆ ఎమోషన్ ప్రేక్షకులకు కూడా రీచ్ అవుతుందని నమ్ముతున్నాం. ఎంఎల్ రాజా గారు ఇచ్చిన మ్యూజిక్ మా మూవీకి సోల్ లాంటిది. మాలాంటి కొత్త వాళ్లకు సపోర్ట్ ఇచ్చి నిలబెట్టాల్సింది మీరే. అన్నారు.

యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ – ఇది పోస్టర్ లాంఛ్ లా లేదు ప్రీ రిలీజ్ ఈవెంట్ లా గ్రాండ్ గా చేశారు. ఈ సినిమా టీమ్ చూస్తుంటే అంతా యంగ్ స్టర్స్ ఉన్నారు. ఇలాంటి యంగ్ టీమ్ కు అవకాశం ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ గణేష్ కోలి గారికి, డైరెక్టర్ శ్రీకాంత్ గారికి నా అభినందనలు. ఈ సినిమాలో కీ రోల్ చేసి ఈ టీమ్ కు సపోర్ట్ గా ఉన్న భరణి గారికి కూడా థ్యాంక్స్. "పెళ్లిలో పెళ్లి" సినిమా టైటిల్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ కలర్ ఫుల్ గా ఇంప్రెస్ చేస్తోంది. సినిమా కూడా మంచి కంటెంట్ తో ఆకట్టుకుంటుందని నమ్ముతున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

నటీనటులు – హీరో: శివ సాయి, హీరోయిన్స్: సంస్కృతి గోర్, దివిజ
మరియు విష్ణు ప్రియ, ఉమా మహేశ్వరరావు, తనికెళ్ల భరణి, తదితరులు

**టెక్నికల్ టీమ్:**

ఆర్ట్ డైరెక్టర్ – వేణుగోపాల్ ప్రశాంత్
ప్రొడక్షన్ మేనేజర్ – కె.దత్తాత్రేయ్
డీవోపీ – శుభం గుండ్ల
మ్యూజిక్ – ఎంఎల్ రాజా
పీఆర్ఓ – సతీష్. కె
డిజిటల్: నరేష్, ఉదిత్ సాయి, శివ
బ్యానర్స్ – సుఖకర్త ఫిలింస్, గౌరీ ఫిలింస్
కో ప్రొడ్యూసర్ – రూపాలీ కొల్లి
నిర్మాత – గణేష్ కొల్లి
రచన, దర్శకత్వం – శ్రీకాంత్ సంబరం



## నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి మునుపెన్నడూ చూడని రగ్గడ్, స్టైలిష్ అవతార్‌లో జడల్ గా నాని ఫస్ట్ లుక్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, SLV సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. ది ప్యారడైజ్ నుండి నేచురల్ స్టార్ నాని ఫస్ట్ లుక్ విడుదలై అభిమానులు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. నాని నెవర్ బిఫోర్ లుక్ టాక్ అఫ్ ది టౌన్ గా మారింది.

రగ్గడ్ మీసం, గెడ్డం, రెండు జడలతో కనిపించిన నాని అదిరిపోయే ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. ఆ రెండు జడలే ఆయనకు పేరుగా మారాయి. ఇందులో ఆయన పాత్ర పేరు "జడల్". పేరు చాలా యూనిక్ గా వుంది. పోస్టర్ కంపోజిషన్ మరింత ఫైర్ పెంచింది. ఆయన వెనక, కత్తులు–బుల్లెట్లతో తయారైన ఒక భారీ రౌండ్ వీల్ ఒక రకమైన డేంజర్ ని చూస్తోంది. పొగమంచులో ఎగిరే కాకులు ప్రతి ఎలిమెంట్‌లోనూ సింబాలిజం కట్టిపడేస్తోంది."It started as a braid. It ended as a revolution." అనే క్యాప్షన్ మరింత క్యురియాసిటీ పెంచింది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఇటీవల వచ్చిన "రా స్టేట్మెంట్" గ్లింప్స్ తర్వాత ఈ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్‌కి అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పుడు నాని ఫస్ట్ లుక్‌తో, ఆ అంచనాలను మేకర్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లారు. డైరెక్టర్ శ్రీకాంత్ విజన్, డీటైలింగ్ గురించి దేశం మొత్తం మాట్లాడుతోంది. కేవలం పోస్టర్ కంటెంట్‌తోనే హైప్ మల్టీఫోల్డ్‌గా పెరిగిపోయింది. దసరా తర్వాత నాని–శ్రీకాంత్ ఓదెల మరోసారి కలిసి చేస్తున్న ఈ సినిమా, హైదరాబాద్–సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా రాబోతోంది. ఈ చిత్రంలో రాఘవ జూయాల్ ఒక కీలక పాత్రలో కనిపించనుండగా, రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని సి. సాయి, ఎడిటింగ్ నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్ అవినాష్ కొల్లా చేస్తున్నారు. ది ప్యారడైజ్ 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతూ, కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేయబోతోంది. యూనివర్సల్ కంటెంట్‌తో పాన్–వరల్డ్ రిలీజ్ అవుతూ భారతీయ సినిమాను గ్లోబల్ మ్యాప్‌లో మరింత ఎత్తుకు తీసుకెళ్లనుంది.

## హర్షిక ప్రొడక్షన్స్ సమర్పణలో శివ కందుకూరి హీరోగా ప్రొడక్షన్ నెం.1 '#చాయ్ వాలా' ఫస్ట్ లుక్ .. త్వరలో టీజర్ విడుదల

యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివ కందుకూరి ఎప్పుడూ కూడా డిఫరెంట్ స్టోరీలతో ప్రయోగాలు చేస్తుంటారు. ఎంతో వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు వీలున్న కథల్ని మాత్రమే ఎంచుకుంటూ ఉంటారు. ఇలాంటి తరుణంలో శివ కందుకూరి హీరోగా '#చాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు. '#చాయ్ వాలా' నుంచి శుక్రవారం (ఆగస్ట్ 8) నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో శివ కందుకూరి, రాజీవ్ కనకాల స్కూటీపై అలా జాలీగా తిరుగుతూ కనిపిస్తున్నారు. చూస్తుంటే అది హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వారిద్దరి నవ్వుల్ని చూస్తుంటే ఆడియెన్స్ ఇట్టే కనెక్ట్ అయ్యేలా కనిపిస్తోంది. 'ఈ కథ ప్రేమ, వారసత్వం అనే అంశాల చుట్టూ తిరుగుతుంది. ఓ పర్ఫెక్ట్ చాయ్, కప్పులా ఉంటుంది. భావోద్వేగాలు, సంప్రదాయం, కలలతో నిండిన అద్భుతమైన ప్రయాణాన్ని చూసేందుకు సిద్ధంగా ఉండండి. టీజర్ అతి త్వరలో వస్తుంది' అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం సమకూరుస్తుండగా, క్రాంతి వర్ల సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. పవన్ నర్వా ఈ చిత్రానికి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## హీరోయిన్ అంజలి, 9 క్రియేషన్స్, డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచర్ల కాంబో మూవీ గ్రాండ్ లాంఛ్

బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అంజలి లీడ్ రోల్ లో 9 క్రియేషన్స్ నిర్మాణంలో డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచెర్ల రూపొందిస్తున్న కొత్త మూవీ ఈ రోజు హైదరాబాద్ లోని మూవీ ఆఫీస్ లో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ చిత్రానికి రాజచంద్రశేఖర్ రెడ్డి కందుల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచర్ల గతంలో సుడిగాలి సుధీర్ తో "సాఫ్ట్ వేర్ సుధీర్", "గాలోడు" అనే కమర్షియల్ గా సక్సెస్ ఫుల్ చిత్రాలు రూపొందించి దర్శకుడిగా తన ప్రతిభ నిరూపించుకున్నారు. అంజలితో చేస్తున్న ఈ లేడీ ఓరియెంటెడ్ ఫిలిం ఆయన కెరీర్ లో మరో స్పెషల్ మూవీ కానుంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో లేడీ ఓరియెంటెడ్ జానర్ లో సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభించనున్నారు. ఈ సినిమాకు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సి. రాంప్రసాద్ కలర్ ఫుల్ విజువల్స్ అందించనున్నారు. ఈ చిత్రానికి పనిచేసే ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



## 'ది 100' మూవీ దర్శకులు రాఘవ్ ఓంకార్ శశిధర్ చేతుల మీదుగా 'అరణ్య ధార' ట్రైలర్ విడుదల

బాలు నాయుడు,ఆశా సుదర్శన్ జంటగా నటించిన సస్పెన్స్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ 'అరణ్య ధార'. ఈ చిత్రాన్ని 'సిల్వర్ స్క్రీన్ షాట్స్' బ్యానర్ పై నిర్మాత బాలు నాయుడు అండ్ టీం నిర్మించారు. దర్శక ద్వయం శివ పచ్చ, బాలు నాయుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇటీవల 'అరణ్య ధార' నుండి ఫస్ట్ సింగిల్ గా 'యుగానికే ప్రయాణమే' అనే పాట రిలీజ్ అయ్యింది. ప్రముఖ సంగీత దర్శకులు, సింగర్ అయినటువంటి రఘు కుంచె ఆ పాటను లాంచ్ చేయగా దానికి విశేషాదరణ లభించింది. తాజాగా ట్రైలర్ ను 'ది 100' మూవీ దర్శకులు రాఘవ్ ఓంకార్ శశిధర్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. " 'అరణ్య ధార' ట్రైలర్ చాలా గ్రిప్పింగ్ గా ఉంది. శివ, బాలు ఓ కొత్త పాయింట్ తీసుకుని ఈ చిత్రాన్ని ఆవిష్కరించారు. కచ్చితంగా ఈ యంగ్ టాలెంట్ ను ప్రేక్షకులు ప్రోత్సహిస్తారు అని భావిస్తూ.. టీం అందరికీ నా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాను" అని తెలిపారు. 'అరణ్య ధార' ట్రైలర్ 1: 52 నిమిషాల నిడివి కలిగి ఉంది. సస్పెన్స్, హారర్ నేపథ్యంలో ట్రైలర్ ను కట్ చేసినట్టు. హీరోయిన్ మిస్ అవ్వడంతో.. పోలీస్ అయినటువంటి ఆమె తండ్రి హీరోని అరెస్ట్ చేసి విచారించడం. ఆ తర్వాత ఊహించని విధంగా అతను కూడా మిస్ అవ్వడం.ఆ తర్వాత హీరో వెళ్లి అడవిలో పడటం.. వంటి అంశాలతో ట్రైలర్ గ్రిప్పింగ్ గా ఉంది.



## వార్-2.. కూలీపై సర్వత్రా ఆసక్తి

### హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్

ఎన్టీఆర్ వార్–2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు–న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ–కూడా ఇలాగే ఎ÷–లాన్ చేసినట్లు–టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు– బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా –టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్– తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ–టె–న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.




## కాంతార చాప్టర్ 1 నుంచి 'కనకావతి'గా రుక్మిణి వసంత్ ఫస్ట్ లుక్ ని లాంచ్ చేసిన హోంబాలే ఫిల్మ్స్- అక్టోబర్ 2, 2025న వరల్డ్ వైడ్ రిలీజ్

వరమహాలక్ష్మి పండుగ శుభ సందర్భంగా సినిమాటిక్ ఎపిక్ కాంతార చాప్టర్ 1నుంచి కనకావతి పాత్రలో హీరోయిన్ రుక్మిణి వసంత్ పాత్ర ఫస్ట్ లుక్‌ను హోంబాలే ఫిల్మ్స్ లాంచ్ చేసింది. రిషబ్ శెట్టి రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2022 బ్లాక్‌బస్టర్ కాంతారకు ప్రీక్వెల్. ఈ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు, విమర్శకుల నుండి ప్రశంసలు పొందింది. మేకర్స్ రిషబ్ శెట్టి పుట్టినరోజున అతని ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు,. ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో భారీ సంచలనం సృష్టించింది. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు, కనకావతిగా రుక్మిణి వసంత్ పాత్రలో కనిపించిన ఫస్ట్ లుక్ సినిమా చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఈ చిత్రం కాంతార యూనివర్స్ లో మరో అద్భుతమైన అధ్యాయం కానుంది. అర్వింద్ ఎస్. కాశ్యప్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, బి. అజనీష్ లోకనాథ్ అందించిన సంగీతం, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమా విజువల్ వండర్ గా ఉండబోతుంది. కాంతార చాప్టర్ 1 ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 2, 2025న కన్నడ, తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో గ్రాండ్ గా విడుదల కానుంది



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756